Follow: @ANNTELUGU
ANN తెలుగు
05-06-2025
మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 183 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# ఓటీటీలోకి 200 సినిమాలు

## ఈ వారంలో కుండపోతే

**పెళ్ళికాని ప్రసాద్, జాట్, తుడరుమ్‌లపై ఆసక్తి**

మహా : జూన్ మొదటి వారంలో దాదాపు 200 సినిమాలు, సిరీస్‌లు, డాక్యుమెంటరీలు స్ట్రీమింగ్‌కు వస్తున్నాయి. అయితే ఎప్పుడు లేని విధంగా జియో హాట్ స్టార్ ఫస్ట్ టైం నెట్‌ఫ్లిక్స్‌తో పోటీ పడి మరి కంటెంట్‌ను వదులుతుంది. ఈ సారి ఈ యాప్ నుంచే చాలా సినిమాలు, సిరీస్‌లు వస్తున్నాయి. వాటిలో కొన్ని మాత్రమే తెలుగులో అందుబాటులో ఉన్నాయి. ఇక ఈటీవీ విన్‌లో పెళ్లి కానీ ప్రసాద్‌తో సహా మరో మూడు, నాలుగు చిన్న బడ్జెట్ స్ట్రెయిట్ తెలుగు చిత్రాలు స్ట్రీమింగ్‌కు వస్తుండగా జియోలో ఇప్పటికే తుడరుమ్ , టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రాలు వచ్చేశాయి. వీటితో పాటు దేవిక అండ్ డానీ సిరీస్, నెట్‌ఫ్లిక్స్‌లో జాట్, అమోజాన్ ప్రైమ్‌లో సిన్నర్స్, సన్ నెక్స్ట్ ఓటీటీ లో లాల్ సలామ్ వంటి సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి. ఈ వారం.. ఓటీటీకి వచ్చిన సినిమాల్లో తుడరుమ్, టూరిస్ట్ ఫ్యామిలీ, సిన్నర్స్, జాట్, లాల్ సలామ్ సినిమాలు చాలా ప్రత్యేకంగా ఉండనున్నాయి.

**టాప్ న్యూస్**

## వార్తల కోసమే కవిత లేఖ


- రాజకీయ ఉనికి కోసమే ఆమె పోరాటం
- బీఆర్ఎస్ గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివి
- కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్‌కు అవసరం లేదు
- కేసీఆర్ నీళ్ల లాగా ప్రజాధనం దుర్వినియోగం చేశారు
- కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



02

## సనాతన ధర్మంలో విడాకులు లేవు


- మరి పవన్ కల్యాణ్ ఎలా విడాకులు తీసుకున్నాడు
- సీపీఐ నారాయణ
- పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర విమర్శలు



02

## మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కన్నుమూత

- గుండెపోటుతో బుధవారం మృతి
- సంతాపం ప్రకటించిన సీఎం రేవంత్,త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, పలువురు నేతలు



02



## మెఘాకేవీ నోటీసులు?

- కేసీఆర్ ఏం తప్పు చేశారని ఇచ్చారు?
- రైతులకు నీళ్లు ఇవ్వడం ఆయన చేసిన తప్పా?
- కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్
- కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ నిర్మించినా పిలువరా?
- కాంగ్రెస్ కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పని చేస్తోంది
- బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించట్లేదు?
- నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే బీజేపీ, కాంగ్రెస్ నేతలు పట్టించుకోరా?
- తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయం
- మహా ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో



## జులై 21 నుంచి పార్లమెంట్ సెషన్స్

- తేదీలు ఖరారు చేసిన కేంద్రం ప్రభుత్వం
- జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు
- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్‌పై కీలక చర్చ
- జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల అంశాలపై కూడా డిస్కషన్
- సమావేశాల్లో కీలక విషయాలను లేవనెత్తేందుకు అపోజిషన్ పార్టీలు రెడీ

వివరాలు 3లో

### రాష్ట్రపార్టీపై సూక్ష్మ పరిశీలన..పీసీసీ పరిశీలకులతో భేటీ

### మంత్రులు, కీలక నేతలతో వరుస చర్చలు

మండలం నుండి రాష్ట్రం దాకా పార్టీ స్కాన్

పనిచేసేవారు.. ఫిర్యాదులు చేసేవారు.. పైరవీలు చేసేవారిపై అవగాహన

ఇక పదవుల పందారంలో స్పష్టమైన మార్క్



# మీనాక్షి మంత్రాంగం

తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీని గ్రౌండ్ నుండి స్టేట్ హెడ్ క్వార్టర్ దాకా తన దైన శైలిలో స్కాన్ చేస్తున్నారు. బుధవారం పీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్ లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించిన మీనాక్షి నటరాజన్ ప్రజల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్న స్పందనను పరిశీలించారు. వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. తర్వాత నియోజకవర్గ పరిశీలకులతో గాంధీ భవన్ లో సమావేశమైన మీనాక్షి నటరాజన్ ఉమ్మడి జిల్లా ల వారీగా సమీక్షలు జరిపారు. తర్వాత జై భీమ్.. జై బాపూ.. జై సంవిధాన్ కోఆర్డినేటర్లు, పీసీసీ అబ్జర్వర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. - మహా, హైదరాబాద్



02



# విక్టరీలో విషాదం

## తొక్కిసలాటలో పది మంది మృతి

బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో దారుణం.. మరో 30మందికి పైగా గాయాలు

మృతులలో ఆరుగురు యువకులు.. ముగ్గురు యువతులు

క్రికెట్ ఫ్యాన్స్ భారీగా వస్తారని తెలిసినా.. ఏర్పాట్లలో విఫలం

అభిమానులను కట్టడి చేయలేకపోయిన పోలీసులు

**బెంగళూరు:**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. పేరుకు చిన స్వామి స్టేడియం అయినా.. పెద్దగా వచ్చిన జనంతో విజయోత్స ర్యాలీ విషాదంగా మారింది. అహ్మదాబాద్ లో ఐపీఎల్ కప్ గెలిచిన బెంగళూరు క్రికెట్ జట్టు.. స్వరాష్ట్రంలో అడుగుపెట్టిన క్షణం విషాదాన్ని నింపింది.

మిగతా 7లో

## బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఎర్రసముద్రాన్ని తలపించిన రహదారులు

07




# మున్సిపల్ ఎన్నికలకు రెడీ

## వార్డుల పునర్విభజన.. రిజర్వేషన్లపై కసరత్తు

**హైదరాబాద్, మహా**

మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త మున్సిపాలిటీలలో వార్డుల విభజనకు కసరత్తు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు, 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం అయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వార్డుల విభజన ప్రక్రియకు మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 21 వరకు వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు.

మిగతా 3లో





2027, మార్చి 1 నుంచి

# జనాభా లెక్కలు

## కేంద్రం ఫిక్స్

వివరాలు 2లో




## గ్రామీణ నిరుద్యోగ యువతి మరియు యువకులు

హెల్త్‌కేర్, ఫార్మసీ & లైఫ్ సైన్సెస్‌లో ఉచిత శిక్షణ

ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్, ఐటీ-ఐటీఈఎస్

కమ్యూనికేటివ్ & స్పోకెన్ ఇంగ్లీష్, ఐటీ నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ & వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

జె & జె హాట్‌మ్యాక్స్ ( ప్రై ) లిమిటెడ్,

ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి విభాగం కింద

డిడియు - జికెవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన)

| కోర్సు | కాల పరిమితి | విద్యార్హత | వయస్సు |
|---|---|---|---|
| 1. ఐటి కస్టమర్ కేర్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |
| 2. ఫార్మసీ ఎగ్జిక్యూటివ్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |

విజయవంతంగా కోర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ సర్టిఫికేట్ అందించబడుతుంది.

జతపరిచిన పత్రములు :-

1. పాస్‌పోర్టు ఫోటోలు - 6
2. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ
3. ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ
4. రేషన్ కార్డు జిరాక్స్ కాపీ
5. ఆదాయం & కుల ధృవీకరణ సర్టిఫికెట్

100% ప్లేస్‌మెంట్ గ్యారంటీ

ఉచిత శిక్షణ, వసతి & భోజన సౌకర్యం కలదు.

దయచేసి సంప్రదించండి

జె & జె హాట్‌మ్యాక్స్ ( ప్రై ) లిమిటెడ్.

25-23, శ్రీ కృష్ణ కాంప్లెక్స్, బీరంగూడ కమాన్ దగ్గర, వాటర్ ట్యాంకర్ ఎదురుగా, ఐసిఐసిఐ లాంబార్డ్ పైన, అశోక్ నగర్, లింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ 502032.

Contact : 8374605708 / 7013288293


## టెట్ పరీక్షల షెడ్యూల్.. విడుదల చేసిన విద్యాశాఖ

- జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్
- రెండు షిఫ్ట్‌లలో పరీక్షలు.. తర్వలోనే హాల్ టికెట్స్



వివరాలు 2లో

నాలుగేండ్లలో 20 లక్షల

# ఇందిరమ్మ ఇండ్లిస్తాం

## అప్పలకే ప్రతి నెల 6,500 కోట్ల వడ్డీ కడుతున్నాం

- రేషన్ కార్డులు ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం కేసీఆర్ లేదా?
- ఇప్పుడు పేదోళ్ల గురించి బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతోంది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నాం
- పదేళ్లు ప్యాలెస్‌లు, బంగ్లాల మీద పెట్టిన శ్రద్ధ వారిపై పెట్టారా?
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02

# మెఘాకేవీ నోటీసులు?

## కేసీఆర్ ఏం తప్పు చేశారని ఇచ్చారు?

- రైతులకు నీళ్లు ఇవ్వడం ఆయన చేసిన తప్పా?
- కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్
- కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ నిర్మించినా పిలువరా?
- కాంగ్రెస్ కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పని చేస్తోంది
- బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించట్లేదు?
- నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే బీజేపీ, కాంగ్రెస్ నేతలు పట్టించుకోరా?
- తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయం
- మహా ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్, మహా:** తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని, దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు.

### జల దోపిడీ చేసినా..

గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడీ చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# మీనాక్షి మంత్రాంగం

## రాష్ట్రపార్టీపై సూక్ష్మ పరిశీలన..పీసీసీ పరిశీలకులతో భేటీ

### మంత్రులు, కీలక నేతలతో వరుస చర్చలు

- మండలం నుండి రాష్ట్రం దాకా పార్టీ స్కాన్
- పనిచేసేవారు.. ఫిర్యాదులు చేసేవారు.. పైరవీలు చేసేవారిపై అవగాహన
- ఇక పదవుల పందారంలో స్పష్టమైన మార్క్

**హైదరాబాద్, మహా:**

తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీని గ్రౌండ్ నుండి స్టేట్ హెడ్ క్వార్టర్ దాకా తన దైన శైలిలో స్కాన్ చేస్తున్నారు. బుధవారం పీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్ లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించిన మీనాక్షి నటరాజన్ ప్రజల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్న స్పందనను పరిశీలించారు. వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. తర్వాత నియోజకవర్గ పరిశీలకులతో గాంధీ భవన్ లో సమావేశమైన మీనాక్షి నటరాజన్ ఉమ్మడి జిల్లా ల వారీగా సమీక్షలు జరిపారు. తర్వాత జై భీమ్.. జై బాపూ.. జై సంవిధాన్ కోఆర్డినేటర్లు, పీసీసీ అబ్జర్వర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల్లో మండలాలు, పట్టణాల్లో పార్టీ పరిస్థితి, క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. మీనాక్షి నట రాజన్ తో పాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఇప్పటికే పార్లమెంటరీ వారీ సమీక్షలు పూర్తిచేసిన మీనాక్షి నటరాజన్, తర్వాత కార్పోరేషన్ ఛైర్మన్లతో, ఎమ్మెల్యేలతో, ఎంపీలతో అందరితోనూ భేటీ అయి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వీటి ఆధారంగానే.. రాష్ట్ర కాంగ్రెస్ కు సరికొత్త రూపునిచ్చేదిశగా ఆమె కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం తో ఓ సైకిల్ పూర్తి కాగా, గురువారం వీటికి తుదిరూపు నిచ్చి ఏఐసీసీకి, రాహుల్ గాంధీకి, అధినేత మల్లిఖార్జున ఖర్గేకు నివేదిక అందజేసే అవకాశాలున్నాయి. మీనాక్షి నటరాజన్ పకడ్బందీగా కసరత్తు, సమీక్షలు జరిపాలని, రాష్ట్ర కాంగ్రెస్ సమగ్ర స్వరూపం.. స్వభావం ఆమెకు అర్థమైందని, అయితే ఎలాంటి చర్యలు తీసుకుంటారు.. ఎంత వేగంగా ఉత్సాహం నింపుతారన్నది చూడాల్సి ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. పనిచేసేవారు.. ఫిర్యాదులు చేసేవారు.. పైరవీలు చేసేవారు అన్ని కేటగిరీలపై అవగాహన వచ్చిందని చెబుతున్నారు.

### పదవులకు అదే ప్రామాణికం

మంత్రివర్గ విస్తరణతో పాటు పీసీసీ కార్యవర్గం, డీసీసీలు, మండల కమిటీలు, పట్టణ కమిటీలు అన్నింటికీ క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ తో పాటు ఒకే వైపు నుండి వచ్చే సమాచారం కాకుండా.. నాలుగు వైపులా పరిశీలన చేసి వడపోసి అర్హులకు పదవులు కట్టబెట్టే అవకాశాలున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతోందని, ఏం చేసినా త్వరగా చేయాలని కాంగ్రెస్ నేతలు క్యాడర్ కోరుకుంటున్నారు. మంత్రివర్గంలో ఆరు ఖాళీలుండగా, పీసీసీ చీఫ్ నియామకం జరిగి ఎనిమిది మాసాలైనా కార్యవర్గం ఏర్పడలేదు. ఇక చాలా జిల్లాల్లో ఎన్నికల ముందు నుండే డీసీసీలు లేవు. ఇక మండల, పట్టణ కమిటీలు కూడా లేవు. దీంతో క్యాడర్ లో ఉత్సాహం లేదు. ఇపుడు మీనాక్షి గ్రామం నుండి రాష్ట్రం నుండి జోష్ తీసకురావాలని, వడపోత దాదాపు పూర్తయినందున ఇక నైనా పదవుల పందారం ప్రారంభిస్తారని క్యాడర్ ఆశిస్తున్నది. ఇటు పదవులు లేక, అటు స్థానిక ఎన్నికలు లేక క్యాడర్ లో ఒకరకమైన నైరాశ్య ధోరణి కనబడుతున్నది. అయితే ఈ వారంలోనే పదవులకు సంబంధించి వరుస ప్రకటనలు రావొచ్చన్న ఆశలు ఉన్నాయి. మరి అధిష్టానం ఆశలు నెరవేరుస్తుందా.. ఎప్పటిలాగే వాయిదావేసి హ్యాండిస్తుందా అన్నది చూడాలి.





### 2027, మార్చి 1 నుంచి
## జనాభా లెక్కలు
### కేంద్రం ఫిక్స్

**మహా:** దేశవ్యాప్తంగా జనాభా గణన, కుల గణనకు డేట్ ఫిక్స్ అయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాలపై జరిగిన క్యాబినెట్ కమిటీ భేటీలో జనాభా లెక్కలు, కులగణనకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ భేటీలో జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చడానికి ఆమోదం తెలిపిందని అశ్వీని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. సామాజిక విలువలు, ప్రజా ప్రయోజనాల పట్ల ప్రభుత్వం నిబద్ధతను కలిగి ఉందని వైష్ణవ్ తెలిపారు. మార్చి 1, 2027 నుంచి జాతీయ జనాభా గణన, కుల గణన ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ భారీ స్థాయి జనాభా గణనకు సన్నాహాలు షెడ్యూల్ ప్రకటించింది కేంద్రం. జనాభా, కుల గణన రెండింటికీ కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక షెడ్యూల్‌ను నిర్ణయించింది..ఈ ప్రక్రియ మార్చి 1, 2027 నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జమ్మూ కాశ్మీర్, లడఖ్ ,ఉత్తరాఖండ్‌లలో ఈ ప్రక్రియ అక్టోబర్ 2026 నుంచి ముందుగానే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

**కులగణనపై పార్టీల డిమాండ్**

దేశవ్యాప్తంగా కుల గణన డిమాండ్‌ను కాంగ్రెస్, ఇండియా బ్లాక్ ,వివిధ ప్రాంతీయ పార్టీలు పదే పదే లేవనెత్తుతున్నాయి. ఇటీవల కాంగ్రెస్ పాలిత కర్ణాటక తన సొంత కుల సర్వేను నిర్వహించింది. అయితే ఈ సర్వేలో న్యాయమైన ప్రాతినిధ్యం లేదని వొక్కలిగ ,లింగాయత్ వర్గాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. జాతీయ జనాభా రిజిస్టర్ ను అప్డేట్ సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం 2021లో జనాభా గణన చేయాల్సి ఉంది. అయితే కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా వేశారు. 2011లో జరిగిన చివరి జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది. ఆ లెక్కల్లో 17.7 శాతం వృద్ధి రేటును చూపించింది.

# మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కన్నుమూత

### గుండెపోటుతో బుధవారం మృతి

సంతాపం ప్రకటించిన సీఎం రేవంత్,త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి, పలువురు నేతలు

**మహా:** బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఆకస్మికంగా గుండెనొప్పితో బాధపడిన ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే దగ్గరిలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు. ఇక రంగారెడ్డి మృతి నేపథ్యంలో రాజకీయ నాయకులు అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మరణం బాధాకరం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని పేర్కొన్నారు. అలాగే మాగం రంగారెడ్డి ఆకస్మిక మృతి పట్ల త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. తన కుటుంబ సభ్యులకు ఇంద్రసేనారెడ్డి సానుభూతి తెలియజేశారు. గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న రంగారెడ్డి కోలుకుంటారన్న తరుణంలో ఇలా జరగడం విషాదమని ఆయన పేర్కొన్నారు.

# సనాతన ధర్మంలో విడాకులు లేవు

### మరి పవన్ కల్యాణ్ ఎలా విడాకులు తీసుకున్నాడు: సీపీఐ నారాయణ

పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర విమర్శలు

**మహా :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మంలో విడాకులకు తావు లేదని, మరి పవన్ కల్యాణ్ మూడుసార్లు విడాకులు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. ఆ లెక్కన, సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌ను అరెస్ట్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మం గురించి మాట్లాడిన అంశంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, "మూడు పెళ్లిళ్ల" అంశాన్ని తెరపైకి తెచ్చి తనపై విమర్శలు చేస్తున్నారని నారాయణ అన్నారు. తాను ఆ కోణంలో మాట్లాడలేదని, "సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా?" అని మాత్రమే ప్రశ్నించానని స్పష్టం చేశారు. "సనాతన ధర్మంలో విడాకులు లేవు. ఒకసారి పెళ్లి చేసుకున్న తర్వాత భర్త ఎంత వేధించినా, ఎంత ఏడిపించినా, ఎంతటి ఎదవ పనులు చేసినా భార్య అతనితోనే కాపురం చేయాలి. భర్తను వ్యతిరేకిస్తే పాపానికి పోతారని, భర్త చనిపోతే చితిమంటలపైన భార్యను కూడా తగలబెట్టే క్రూరమైన సారాంశం దానిది" అని నారాయణ విమర్శించారు. అలాంటి సిద్ధాంతాన్ని పవన్ కల్యాణ్ నెత్తిన పెట్టుకుని మాట్లాడుతున్నప్పుడు, విడాకులే లేని ధర్మంలో ఆయన ముగ్గురికి విడాకులు ఎలా ఇచ్చారని తాను ప్రశ్నించినట్లు తెలిపారు.



పవన్ కల్యాణ్ ముగ్గురిని ఒకేసారి పెళ్లి చేసుకున్నారని తాను అనలేదని, విడాకులు తీసుకుని వివాహాలు చేసుకున్న విషయం వాస్తవమేనని, అది తనకు తెలుసని నారాయణ పేర్కొన్నారు. తాను మొదటిసారిగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నానని, సనాతన ధర్మంలో విడాకులు లేనప్పుడు అది పవన్ కల్యాణ్‌కు ఎందుకు వర్తించదని అడిగినందుకే తనపై అనవసరంగా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు. "సనాతన ధర్మం అనేది అరాచకమైనది. అది భారత వ్యవస్థను మొత్తం వెనక్కి తీసుకెళ్లే క్రూరమైన చర్య. అలాంటి క్రూరమైన ఫిలాసఫీని ప్రచారం చేయడం చాలా ఘోరమైనది" అని నారాయణ తీవ్రంగా విమర్శించారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని అరెస్ట్ చేయాలని పవన్ కల్యాణ్ అంటున్నారని, కానీ తాను మాత్రం సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌నే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఇది మన లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకమైన పద్ధతి అని ఆయన అభిప్రాయపడ్డారు. కాబట్టి, సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని కాకుండా, దానిని సమర్థించే వారిపై చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు.

# టెట్ పరీక్షల షెడ్యూల్.. విడుదల చేసిన విద్యా శాఖ

- జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్
- రెండు షిఫ్టులలో పరీక్షలు.. తర్వలోనే హాల్ టికెట్స్

**మహా:** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2025 పరీక్షల షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. ఈ మేరకు బుధవారం పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెండు షిఫ్ట్‌ల్లో జరగనున్నాయి. పరీక్షలు రెండు పేపర్లుగా - పేపర్-1, పేపర్-2 విభజించబడ్డాయి. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు మరో షిఫ్ట్‌లో జరుగుతాయి. పేపర్-1ను రాయబోయే అభ్యర్థులు, ఐదో తరగతి వరకు బోధించాలనుకునే వారు కాగా, పేపర్-2ను రాయబోయే వారు ఆరో తరగతి పైగా బోధించాలనుకునే అభ్యర్థులు. పేపర్లు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఉండగా, కొన్ని సబ్జెక్టులకు హిందీ, కన్నడ, తమిళం, ఉర్దూ, మరాఠీ, బెంగాలీ, సంస్కృతం మాధ్యమాలకూ అవకాశం కల్పించారు.

**వరుసగా 16 సెషన్లలో సబ్జెక్టులకు..**

జూన్ 18న ప్రారంభమయ్యే టెట్ పరీక్షలు మొదటగా మాథమెటిక్స్ & సైన్స్ (పేపర్-2) పరీక్షతో ప్రారంభమవుతాయి. వరుసగా 16 సెషన్లలో వివిధ సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనున్నారు. చివరి రోజైన జూన్ 30న మైనారిటీ భాషల్లో పేపర్-2 మాథమెటిక్స్, సైన్స్ & సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ప్రతి జిల్లాలోని కేంద్రాలను స్పష్టంగా పేర్కొంటూ, సంబంధిత సబ్జెక్టుల పరీక్షలు ఏ తేదీన జరిగేలా కేటాయించారో విద్యార్థులకు వెల్లడించారు. నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, సిరిసిల్ల, మంచిర్యాల, ములుగు, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, జగిత్యాల, పటాన్‌చెరు, సంగారెడ్డి వంటి జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు షెడ్యూల్‌లో తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ జిల్లాకు అనుగుణంగా తేదీలను గమనించి సన్నద్ధం కావాలని అధికారులు సూచించారు. త్వరలో హాల్‌టికెట్లు విడుదల కానుండగా, అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది.

# నాలుగేండ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లిస్తాం

### అప్పులకే ప్రతి నెల 6,500 కోట్ల వడ్డీ కడుతున్నాం

- రేషన్ కార్డులు ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం కేసీఆర్ లేదా?
- ఇప్పుడు పేదోళ్ల గురించి బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతోంది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నాం
- పదేళ్లు ప్యాలెస్‌లు, బంగ్లాల మీద పెట్టిన శ్రద్ధ వారిపై పెట్టారా?
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మహా:** వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమ చేశామని ప్రకటించారు.

**ఆ హక్కు బీఆర్ఎస్ లీడర్లకు లేదు..**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో



అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబ సభ్యులు కట్టుకున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పెట్టే ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.

## విద్యుత్ షాక్‌తో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజేంద్రనగర్, మహా :** రాజేంద్రనగర్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ షాక్ తో గత సంవత్సరంలో మాలే తిమ్మారెడ్డి మరణించారు. తిమ్మారెడ్డి స్వస్థలం మునిమోదం గ్రామం అన్వాడ మండలం, మహబూబ్ నగర్ జిల్లా నుండి బతుకుదెరువు కోసం వెంకటేశ్వర నగర్, గంధంగూడ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లాకు బతుకుదెరువు కు వలస రావడం జరిగింది. గత సంవత్సరం కూలి పనికి వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు.అతనికి భార్య మాలే సుశీలకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. బుధవారం ప్రభుత్వ నుండి 4 లక్షల 50 వేల రూపాయలను జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి రాజేంద్రనగర్ సబ్ డివిజన్ ఏ డి ఈ సత్యనారాయణ తో కలసి బాండ్లు అందజేశాం. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు రెడీ

(మొదటిపేజీ తరువాయి)

కొహిర్, కేసముద్రం, అశ్వరావుపేట, స్టేషన్ ఘనపూర్, మద్దూర్, ఎదులాపురం, దేవరకద్ర, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, ములుగు, బిచ్కుంద, కల్లూరు, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో వార్డుల విభజన జరగనుంది. మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లు, నర్సంపేట, పరిగి, కొల్లాపూర్, ఆలేరు, బాన్సువాడ, జగిత్యాల, హాలియా మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లోనూ కొత్త వార్డులు ఏర్పాటు కానున్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజన తర్వాత జూన్ నెలాఖరు వరకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భావిస్తోంది.

**త్వరలో రిజర్వేషన్‌లు**

ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితాను తయారు చేసింది. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. త్వరలో ఎన్నికలకు అవసరమైన రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణాల్లోనూ వార్డుల విభజన చేపట్టడంతో ఆ తర్వాత ఓటరు జాబితా పూర్తికానుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తి కాగానే పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరగనున్నాయి.

# వార్తల కోసమే కవిత లేఖ

## రాజకీయ ఉనికి కోసమే ఆమె పోరాటం

- బీఆర్ఎస్ గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివి
- కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్‌కు అవసరం లేదు
- కేసీఆర్ నీళ్ల లాగా ప్రజాధనం దుర్వినియోగం చేశారు
- కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్
- పార్టీకి గాంధీ భవన్ దేవాలయం లాంటిది
- ప్రజలు వారి సమస్యలు తెలుపుకోవాలని విజ్ఞప్తి
- న భూతో న భవిష్యత్తు తరహాలో కాంగ్రెస్ పాలన
- గాంధీ భవన్‌లో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పొన్నం




**మహా:** టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు ప్రభుత్వం తరఫున ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం కొరకు ముఖాముఖి కార్యక్రమం పున: ప్రారంభించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ముఖాముఖి కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను, సూచనలు అభిప్రాయాలను నేరుగా మంత్రులకు తెలియజేసే అవకాశం ఉందని తెలిపారు. భూ పంచాయతీలు, సీనియర్ సిటిజన్ ఇష్యూస్, ఉద్యోగ అవకాశాలు, పార్టీలో పదవులు తదితర సమస్యలపై సావధానంగా వింటూ వినతి పత్రాలు స్వీకరించానని పేర్కొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రజా భవన్‌లో ప్రజా సమస్యలకు సంబంధించి విజ్ఞప్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. పార్టీకి గాంధీ భవన్ దేవాలయం లాంటిదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన దేవాలయంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

**టీ కప్పులో తుఫాను..**

కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు గాంధీ భవన్‌కి వచ్చి సమస్యలు తెలుపుకోవాలి విజ్ఞప్తి చేస్తున్నామని మంత్రి పొన్నం సూచించారు. న భూతో న భవిష్యత్తు తరహాలో కాంగ్రెస్ పాలన సాగుతోందని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో హనుమంతుడి గుడి లేని ఊరు ఎలా ఉండదో అలానే.. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం ఉండదని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ నేతలు పిల్లి శాపనార్థాలు పెట్టడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివని వ్యాఖ్యానించారు. ఉనికి కోసం గులాబీ పార్టీ నేతలు డ్రామాలు చేస్తున్నారని సెటైర్లు వేశారు. రాజకీయంగా దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని కామెంట్స్ చేశారు. సీ.పీ ఘోష్ కమిషన్ కి విచారణకు ఎవరినైనా పిలిచే అవకాశం ఉందని ఈ సందర్భంగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు జారీ చేసిన నోటీసులపై స్పందించారు. కేసీఆర్ నీళ్ల లాగా ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కవిత రాజకీయ ఉనికి కోసమే పోరాటం చేస్తున్నారని, వార్తల కోసమే లేఖలు రాసారని దుయ్యబట్టారు. కవిత అంశం టీ కప్పులో తుఫాను లాంటివని ఎద్దేవా చేశారు. కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్‌కు అవసరం లేదని వెల్లడించారు. ఎవరిని పిలవాలనేది కమీషన్ ఇష్టమని, నీళ్లు ఇస్తే సంతోషమే.. కానీ నీళ్లలా తెలంగాణ ధనాన్ని ధనాన్ని దోచుకున్నారని ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసారని, సత్వర సమస్యల పరిష్కారం కోసం మంత్రుల ముఖాముఖి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అంగన్వాడీల్లో ఎగ్ బిర్యానీ

**వారానికి ఒకటి, రెండు సార్లు ఉండేలా చర్యలు.. మంత్రి సీతక్క ప్రకటన**



**మహా :** మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. ఇకపై అంగన్వాడీల్లో వారానికి ఒకటి, రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూలో మార్పులు చేయబోతున్నట్లు ప్రకటించారు. అలానే అంగన్వాడీల ద్వారా చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని తెలిపారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమథన సదస్సులో సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై చర్చించడమే కాక కీలక ప్రకటనలు చేశారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి అంగన్వాడీల ద్వారా అందిస్తున్న విద్య, ఆరోగ్య భద్రత అంశాలను మెరుగు పరుచుకునే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు కింద కూర్చోవాలంటే.. ఇబ్బందిపడుతున్నారని తాము గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఈ సమస్యలను తొలగించేందుకు.. త్వరలోనే అంగన్వాడీ కేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామని ప్రకటించారు. అలానే ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లు వాడుతున్న మొబైల్ ఫోన్ల స్థానంలో అధునాతనమైన వాటిని అందజేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

బడిగంట తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో కూడా బెల్స్ విధానం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి చెప్పారు. గంట మోగించడం ద్వారా చిన్నారుల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ, ఉత్సాహం, పెరుగుతాయన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మీద పని ఒత్తిడి తగ్గించేందుకు త్వరలోనే 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ ప్లే స్కూల్స్‌కి దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. చిన్నారుల చదువు, ఆటవిడుపు, సౌకర్యం కోసం మొత్తం 57 రకాల వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. అంగన్వాడీల్లో అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అయ్యే కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం చిన్నారులు, మహిళలు, బాలికలు, యువతుల ఆరోగ్యం, వికాసం కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తుంది. కొన్నిరోజుల క్రితమే రక్తహీనత సమస్య పరిష్కారం కోసం ఇందిరమ్మ అమృతం పథకంలో భాగంగా 1418 ఏళ్ల యువతులకు అంగన్వాడీల ద్వారా నెలకు 30 చిక్కీలను ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రం అంతా విస్తరిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

# జులై 21 నుంచి పార్లమెంట్ సెషన్స్

## తేదీలు ఖరారు చేసిన కేంద్రం ప్రభుత్వం

- జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు
- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్‌పై కీలక చర్చ
- జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల అంశాలపై కూడా డిస్కషన్
- సమావేశాల్లో కీలక విషయాలను లేవనెత్తేందుకు అపోజిషన్ పార్టీలు రెడీ



**మహా:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు, జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారాలపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని విపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం.

**వేడి చర్చలకు చాన్స్..**

జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద సంఘటనలు, 'ఆపరేషన్ సిందూర్'లను పార్లమెంటులో వివరంగా చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఈ ప్రకటన ప్రభుత్వం దీనిపై చర్చకు వెనక్కి తగ్గదని ఒక రాజకీయ సంకేతంగా భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరుగుతున్న మొదటి పార్లమెంట్ సమావేశం ఇది, కాబట్టి జాతీయ భద్రత, సరిహద్దు భద్రత, ఉగ్రవాదానికి సంబంధించిన అనేక సున్నితమైన అంశాలను సభలో లేవనెత్తే అవకాశం ఉంది. ఈ సమావేశంలో ప్రభుత్వంప్రతిపక్షాల మధ్య వేడి చర్చ జరిగే అవకాశం ఉంది.

**ప్రభుత్వానికి డిమాండ్..**

పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని విపక్ష పార్టీల నేతలు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత్‌పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. సరిహద్దు గ్రామాల్లో పాక్ రేంజర్లు జరిపిన షెల్లింగ్‌లో ప్రాణాలు విడిచిన పౌరుల గురించి కూడా చర్చించాలని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి తదనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో తమ ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వానికి మద్దతునిచ్చాయన్న విపక్ష నేతలు.. తమ డిమాండ్ మేరకు కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల డిమాండ్లకు గ్రీన్‌సిగ్నల్?

**నేడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ**

**మహా:** నేడు జరగబోయే తెలంగాణ కేబినెట్ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఉద్యోగుల డిమాండ్లు, రైతు భరోసా నిధులు, యువతకు స్వయం ఉపాధి వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. పెండింగ్ బిల్లుల చెల్లింపుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరగనున్న కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగులు, యువత, రైతాంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగుల డీఏ విషయంలో కీలక నిర్ణయం తీసుకోవచ్చు. ఉద్యోగులు ఐదు డీఏలు కోరుతుంటే ప్రభుత్వం ఒక డీఏ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తోంది. రెండో డీఏ విషయంలో చర్చ జరగనుంది. పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఉద్యోగులు 11 వేల కోట్లు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో ఎంత చెల్లించాలనే విషయంపై స్పష్టత రానుంది. ఉద్యోగుల ఆర్థికేతర డిమాండ్లలో 44 డిమాండ్లను అధికారుల కమిటీ ప్రతిపాదించింది. ఈ డిమాండ్లను దాదాపుగా పరిష్కరించనుంది. రిటైర్మెంట్ వయసు పెంపుపై కూడా నిర్ణయం తీసుకోనున్నారు.

# హైదరాబాద్ బాచుపల్లిలో దారుణం

## ట్రావెల్ బ్యాగ్‌లో మహిళ మృతదేహం

**రెడ్డీస్ ల్యాబ్ గోడ పక్కన ఖాళీ స్థలంలో ఘటన**

**సూట్‌కేసు నుంచి దుర్వాసన రావడంతో వెలుగులోకి**

**మృతురాలి వయసు 25 నుంచి 30 ఏళ్లుగా పోలీసుల అంచనా**



**మహా :** నిజాంపేట పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో బుధవారం తీవ్ర కలకలం రేగింది. ఒక ట్రావెల్ బ్యాగ్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కావడం స్థానికంగా భయాందోళనలకు దారి తీసింది. బాచుపల్లిలోని రెడ్డీస్ ల్యాబ్ ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశంలో అనుమానాస్పదంగా ఒక సూట్‌కేసు పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. దాని నుంచి దుర్వాసన వెలువడుతుండటంతో వారికి అనుమానం వచ్చింది. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు ఆ సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయసున్న మహిళ మృతదేహం కనిపించింది. మృతురాలు మెరూన్ రంగు చుడీదార్ ధరించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలియడంతో బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. అనంతరం, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉంది. ఆమె ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు, హత్యకు గల కారణాలు ఏమై ఉంటాయనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి కచ్చితమైన కారణాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

# వాడిగా, వేడిగా జీహెచ్‌ఎంసీ సమావేశం

- మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో 11వ కౌన్సిల్ సమావేశం
- వివిధ అంశాలపై సమావేశంలో జోరుగా చర్చ
- వీధి దీపాలు, నాలాలు, వరదలు, ట్రాఫిక్‌పై ప్రశ్నల వర్షం
- అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు ఇవ్వాలని ఈటల డిమాండ్
- ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ కార్పొరేటర్లు
- ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్



**మహా:** జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది. మేయర్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, డిప్యూటీ మేయర్ తదితరులు పాల్గొని నగరాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. కొత్తగా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్‌వీ కర్ణన్ ఈ సమావేశానికి తొలిసారిగా హాజరయ్యారు. సమావేశంలో వీధిదీపాల నిర్వహణ, నాలాల విస్తరణ, వరద నివారణ, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల నిర్మాణం, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, నగరంలోని అనేక ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడాన్ని ప్రస్తావించారు.

**నోరున్న కార్పొరేటర్లకే నిధులు..**

ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగరంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన సూచించారు. నిధుల కేటాయింపులో సరైన పారదర్శకత లేకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. నోరున్న కార్పొరేటర్లకే నిధులు ఇచ్చే పద్ధతిని తప్పించి, అన్ని పార్టీలను పక్కనపెట్టి, సమస్యలు ఉన్న ప్రాంతాలకు న్యాయం చేయాలి అని స్పష్టం చేశారు. అలాగే, మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమంలో కేంద్రం సహకారం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఈటల హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సభ్యులు కేంద్రాన్ని సహకరింపజేయాలని కోరగా, అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.

**మరిన్ని కీలక అంశాలపై చర్చ..**

ఇంకా పలువురు కార్పొరేటర్లు వారి వార్డు సమస్యలను మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని ప్రాంతాల్లో కాంతి వాహనాల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం ముందే నల్లా పరిశుభ్రత చేపట్టాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు, స్మార్ట్ సిగ్నల్స్ అమలు ఆలస్యం, రోడ్డుల గుంతలు వంటి సమస్యలపై అధికారుల్ని ప్రశ్నించారు. ఈ సమావేశం ద్వారా జీహెచ్‌ఎంసీ పాలనపై వివిధ రాజకీయ పార్టీలు వారి అభిప్రాయాలను వివరించాయి. అధికారుల సమాధానాలు కొన్నింటికి సంతృప్తికరంగా లేకపోయినా, సమస్యల పరిష్కారానికి స్పష్టమైన దిశలు సూచించడంతో చర్చలు ఉత్సాహంగా కొనసాగాయి. సర్వసభ్య సమ్మతితో నగర అభివృద్ధికి మెరుగైన ప్రణాళిక రూపొందించాల్సిన అవసరముందని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశం ఇంకా కొనసాగుతుండగా, మరిన్ని కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.

## కేసీఆర్ తో ప్రాణహాని ఉంది

# రక్షణ ఇవ్వండి

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితుడు నందకుమార్

**సీఎం రేవంత్ రెడ్డిని కలుద్దామంటే అపాయింట్ మెంట్ దొరకడం లేదు**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది**



**మహా :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితుడు నంద కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2022 ఎమ్మెల్యేల కొనుగోలు కేసులు నందకుమార్ నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని.. ఈ విషయంపై అప్పటి డీజీపీ రవి గుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలుద్దామని అనుకున్నానని.. కానీ అపాయింట్ మెంట్ దొరకలేదని అన్నారు. అప్పటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు చెబితేనే తన ఫోన్ టాప్ చేసినట్టు రాధా కిషన్ రావు కన్ఫ్యూషన్ స్టేట్మెంట్‌లో చెప్పారన్నారు. తన ఫోన్ ట్యాప్ చేశారని రాధా కిషన్ రావు స్టేట్ మెంట్‌తో క్లియర్‌గా తేలిందన్నారు. పక్కా సమాచారం ఉన్నా పోలీసులు ఆధారాల కోసం మూసీలో వెతికారన్నారు. ప్రభాకర్ రావు విచారణ తర్వాత ఎవరికి ఫిర్యాదు చేయాలో వాళ్లకి చేస్తానని, తన ఫోన్ ట్యాప్ చేయడానికి ఇంటలిజెన్స్ అధికారులు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించారు. తన ఫోన్ ట్యాప్ చేయకుండా తనకు సంబంధించిన ఆడియోలు మాజీ సీఎం కేసీఆర్‌కు ఎలా దొరికాయని నిలదీశారు. తాను రోహిత్ రెడ్డి మాట్లాడిన మాటలు కాల్ రికార్డింగ్ కావచ్చని.. కానీ సింహయాజి స్వామితో మాట్లాడిన కాల్స్ కూడా రికార్డింగేనా అని అడిగారు. ఫాం హౌస్ కేసు స్టేట్ సెంట్రల్ ఇష్యూ అని అందులో తాను బలైనట్లు తెలిపారు. ప్రభాకర్ రావు వచ్చినా కూడా న్యాయం జరగదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆల్రెడీ మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేస్ ఎప్పుడో అయిపోయిందని.. జస్ట్ ఫార్మాలిటీస్ కోసం ప్రభాకర్ రావు ఇండియా వస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తానే చేయించాను అని ప్రభాకర్ రావు అంగీకరిస్తే కేసు అక్కడితో ముగుసినట్టే అని అన్నారు. 'నాకు ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు, మాజీ సీఎం కేసీఆర్ నుంచి ప్రాణహాని ఉంది. నాకు రక్షణ కల్పిస్తే చాలా విషయాలు బయటపెడతా' అని నందకుమార్ పేర్కొన్నారు.

# నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ఈ భూమిపై ప్రకృతి ప్రతి మనిషికి అవసరం ఎంతో ఉంది. అయితే మనుషులు ఆ ప్రకృతిని తమ స్వార్థంతో కావల్సిన దానికన్న ఎక్కువ వాడుకుంటున్నారు. ప్రకృతిని ప్రేమిస్తే అది మానవునికి ఎంతో మేలు చేస్తుంది. కానీ ప్రకృతి అవసరం మనిషికి ఎంతో ఉందన్న విషయాన్ని గ్రహించిన మానవ జాతి ఆ ప్రకృతిని స్వార్థం కోసం వాడుకుంటోంది. ఫలితం ప్రకృతీ వైపరీత్యాలు, అంటువ్యాధులు ఏర్పడుతున్నాయి. అందుకే పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచిస్తూ పర్యావరణ పరిరక్షణ ముఖ్యమని చెప్తూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జూన్ 5వ తేదీన జరుపుకుంటున్నాం. పర్యావరణ దినోత్సవం జూన్ 5న మిలియన్ల మంది జరుపుకునే అతి పెద్ద గ్లోబల్ ఈవెంట్. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ నేతృత్వంలోని ఈవెంట్‌ను మొదటిసారిగా 5 జూన్ 1973న జరిపారు. అనేక స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ సంస్థలు పర్యావరణం గురించి అవగాహన కల్పించడానికి ముందుకొస్తాయి. ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుంది. భూమికి కలుగుతున్న రకరకాల కాలుష్యాలను ఎలా తగ్గించాలో చర్చిస్తాయి. ఏం చెయ్యాలో ఆలోచిస్తాయి. తీర్మానాలు చేస్తాయి. అవగాహన కార్యక్రమాలు జరుపుతాయి. స్కూళ్లలో కూడా విద్యార్థులకు ఈ రోజు ప్రాధాన్యాన్ని టీచర్లు వివరిస్తారు. ఇవన్నీ ఏటా జరిగేవే. మరి నిజంగానే భూమిని మనం కాపాడుతున్నామా? అంటే లేదు అన్నదే సమాధానం. మన మేధో సంపత్తితో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రపంచవ్యాప్తంగా పలు పరిశ్రమలను నెలకొల్పుతున్నాం. ఈ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో కోలుకోలేనంతగా వాతావరణం కలుషితమై పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం.. అన్నీ కలుషితమవుతున్నాయి. మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు. నేటి వేగవంతమైన జీవితంలో వాహన వేగం పెంచుతూ ఇంధనకొరతకి, ఎయిర్ పోల్యుషన్‌కు కారణం అవుతున్నాము. కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో పరిమితికి మించి పెరగడం వల్ల క్రమంగా భూమండలం వేడెక్కుతోంది. అడవులు, జల వనరులు క్రమేపీ తగ్గిపోతున్నాయి. ఈ రకంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన పురోగతి కూడా ప్రకృతి కాలుష్యానికి కారణమవుతోంది.

భూమికి అత్యంత హాని చేస్తున్నది మనుషులే. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇవి చాలనట్లు అధిక జనాభా సమస్య మరొకటి. వీటికి తోడు భూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయంటే కారణం భూతాపమే. తెలంగాణలో 8 ఏళ్లుగా హరితహారంలో కోట్ల మొక్కలు పెంచినా.. చల్లదనం రావట్లేదంటే కారణం.. వాయు కాలుష్యం అంతకంటే ఎక్కువగా ఉండటం వల్లే. ఈ భూమిపై ఒకప్పుడు చాలా రకాల ప్రాణులుండేవి. అవన్నీ అంతరించిపోయాయి. ఇప్పటికీ చాలా వాటిని చంపేస్తున్నారు. పక్షులు చూద్దామన్నా కనిపించట్లేదు. తేనెటీగల సంఖ్య తగ్గిపోతోంది. ఫలితంగా ఆహార దిగుబడి తగ్గుతోంది. దిగుబడి పెంచేందుకు పురుగుమందులు, రసాయనాల వాడుతుంటే.. భూమి నాశనం అవుతోంది. సముద్ర జీవుల్ని కూడా బతకనివ్వట్లేదు. కాలుష్యాన్ని తగ్గించాలంటే.. సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోవాలి. ఇళ్లలో లెడ్ లైట్ల వాడకం పెరగాలి. ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలవ్వాలి. అడవుల్ని పెంచాలి. చెట్లను నరికేవాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. భారీ చెట్లను తొలగించాల్సి వస్తే.. వాటిని మరో చోట నాటాలి. వ్యవసాయంలో సంప్రదాయ (సేంద్రియ) వ్యవసాయ పద్ధతుల్ని జోరుగా అమలు చేయ్యాలి. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచాలి. ఇవన్నీ మనకు తెలిసినవే వీటి అమలే సరిగా జరగట్లేదు. ఇందులోనూ సమస్యవుతోంది. పట్టణాల విస్తీర్ణం పెరగడంతో అడవులు నరికివేతకు గురవుతున్నాయి. తద్వారా వర్షా భావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జంతువులకు తిండి దొరక్క జనాల్లోకి వస్తున్నాయి. భవిష్యత్తులో పర్యావరణానికి మరింత ముప్పు వాటిల్లే అవకాశముందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. పర్యావరణంపై ప్ర భావం చూపుతున్న పారిశ్రామిక కాలుష్య ఉద్గారాలను నియంత్రించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని, ప్రజలు మొక్కలను పెంచడం ఒక వ్యాపకంగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.







# ఏరువాక సంబురం...

## జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న ఖరీఫ్ పనులు

- సాగుకు పొలాలను సిద్ధం చేస్తున్న అన్నదాతలు
- ఇప్పటికే జిల్లాకు చేరిన విత్తనాలు..ఎరువులు
- రుతు పవనాల రాకతో రైతుల్లో ఆశలు

**ఆదిలాబాద్, మహా:** కొంగొత్త ఆశలతో అన్నదాతలు ఏరువాకను ప్రారంభించారు. రానున్న ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్నారు. ఈ ఏడాది నైరుతి రుతు పవనాలు ముందస్తుగానే పలకరించడంతో అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పొలాలను చదును చేసిన రైతులు పంటను సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసినా..మళ్లీ రెండు రోజుల నుంచి విరామం ఇవ్వడంతో మిగితా పొలం పనులన్నింటిని పూర్తిచేసేందుకు నిమగ్నమయ్యారు. ముఖ్యంగా జిల్లాకు అవసరమైన విత్తనాలు మార్కెట్లో విరివిగా లభించడంతో సులువుగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల నుంచి రైతుల రాకతో మండల, జిల్లా కేంద్రాల్లోని విత్తన దుకాణాలు కళకళలాడుతున్నాయి. వీటితో పాటు పంటకు తొలుత అవసరమైన యూరియా, డీఏపీ వంటి ఎరువులు సైతం ముందుగానే చేరుకున్నాయి.

**5.85లక్షల ఎకరాల్లో పంటల సాగు**

ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 5,85,350 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయనున్నారు. ఇది వరకే వ్యవసాయశాఖ క్లస్టర్ల వారీగా సర్వే చేపట్టి పంటల వివరాలను నమోదు చేసింది. ఇందులో అత్యధికంగా ఏటా మాదిరిగానే పత్తి పంటను అధికంగా సాగు చేయనున్నారు. రైతులు జిల్లాలో 4.40లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేయనుండగా..సోయా 62,500 ఎకరాలు, కందులు 55వేలు, ఇతర పంటలు 27,850 ఎకరాల్లో సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

**విత్తనాలు సిద్ధం..!**

జిల్లాకు సరిపడా విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. విత్తనాల కొనుగోళ్లలో కిందటేడాది తలెత్తిన సమస్య ఈ ఏడాది ఎదురుకాకుండా అధికారులు జాగ్రతలు తీసుకున్నారు. కిందటేడాది ఒకే రకమైన కంపెనీకి చెందిన విత్తనాలు కొనుగోలు చేయడం..మిగితా వాటి పట్ల అంతగా ఆసక్తి చూపకపోవడంతో సదరు కంపెనీ విత్తనాల కొరత ఏర్పడింది. ఈ ఏడాది రైతులు ఆసక్తి చూపిస్తున్న వాటిని అధికంగా జిల్లాకు తెప్పించడంతో విత్తనాల కొనుగోళ్లలో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం పత్తి విత్తనాలు 11లక్షల ప్యాకెట్లు అవసరం కాగా.. సోయా విత్తనాలు 18,725,కందులు 2190, ఇతర విత్తనాలు 2467 అవసరమని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం దుకాణాల్లో అవసరం మేర విత్తనాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వీటితో పాటు తొలుత అవసరమైన ఎరువులు సైతం ముందస్తుగానే తెప్పించారు. యూరియా 17వేల మెట్రిక్ టన్నులు, డీఏపీ 13,500మె.ట, కాంప్లెక్ష్ ఎరువులు 15200, ఇతర ఎరువులు 4800 అవసరమని చెబుతున్నారు. ప్రస్తుతం ఎరువులు సైతం జిల్లాకు చేరుకోవడంతో రైతులకు ఇబ్బందులు దూరం కానున్నాయి. ముఖ్యంగా విత్తన, ఎరువుల దుకాణాలు రైతుల రాకతో కళకళలాడుతున్నాయి. మార్కెట్లో సందడి నెలకొంది.

**ముందస్తుగానే పలకరించిన వర్షా లు**

గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు ముందస్తుగానే పలకరించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జూన్ లో రావాల్సిన నైరుతి రుతు పవనాలు మే నెలాఖరునే పలకరించడంతో అన్నదాతలు ఖరీఫ్ పనుల్లో నిమగ్నమయ్యారు. కొన్ని రోజుల పాటు ఏకధాటిగా వర్షాలు కురవడంతో కొందరు రైతులు విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మాత్రం ఇప్పుడే విత్తుకోవద్దని..వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాతనే విత్తనాలు వేయాలని సూచిస్తున్నారు. దీంతో చాలా మంది రైతులు విత్తనాలను కొనుగోలు చేసి పొలాలను సిద్ధం చేసుకున్నారు. వర్షాలు మరింత ప్రభావ వంతంగా కురిసిన తర్వాత వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

# అవినీతిలో బీఆర్ఎస్ పార్టీని మించిపోయింది



## రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- సంక్షేమ పథకాల పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం టాక్స్ వసూలు చేస్తుంది
- బీజేపీ తెలంగాణ ఇన్చార్జ్ అభయ్ పాటిల్

**రాజేంద్రనగర్ మహా ;** రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు పరిపాలన విధానాలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన అసెంబ్లీ కన్వీనర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో జిల్లా కార్యశాల శిక్షణ తరగతులను శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేటు హోటల్లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇన్చార్జ్ అభయ్ పాటిల్ హాజరయ్యారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ ప్రపంచం భారతదేశం వైపు చూస్తుంది. టెక్నాలజీ రంగంలో ఇతర దేశాలను వెనక్కు నెట్టుతు భారత దేశం ముందుకెళ్తుంది. యుద్ధంలో స్వదేశీ టెక్నాలజీతో వాడిన ఆయుధాలు ఇతర దేశాలను అబ్బపరిచాయన్నారు. ఎవరు ఊహించని రీతిలో యుద్ధంలో స్వదేశీ టెక్నాలజీని వినియోగించాము విజయం సాధించాము. భారతదేశ స్వదేశీ ఆయుధాలకు నేడు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందన్నారు. అది చూసి శత్రువు దేశాలు ఓర్వలేకపోతున్నాయి. భవిష్యత్తులో అన్ని రంగాల్లో భారతదేశం ముందు వరుసలో బిజెపి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ అభయ్ పాటిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో జరిగిన అవినీతిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరంలోనే వారిని మించిపోయారు. సంక్షేమ పథకాల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు తన పరివారానికి కావలసినంత ప్రజాధనాన్ని దోచుపెడుతున్నాడని అయిన ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రులను బిఆర్ఎస్ పార్టీ నాయకులను అవినీతిపరులని ప్రచారం నిర్వహించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పది సంవత్సరాల అవినీతిని సంవత్సరంలోనే వారిని మించిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఈరోజు చింతిస్తున్నారు. ఉచిత హామీలకు ఆకర్షితులై తెలంగాణ ప్రజలు ఓటు వేశారు. ప్రభుత్వం ఉచితాలను గాలికి వదిలేసి అందిన కాడికి కాంగ్రెస్ కుటుంబంలోని సభ్యులు నాయకులు దోచుకుంటున్నారు. ఆపరేషన్ సింధూరపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో యుద్ధాలు జరిగాయి. పాకిస్తాన్ సైనికులు లొంగిపోయిన అప్పుడు ఎందుకు పిఓకే తీసుకోలేకపోయారని మండిపడ్డారు. గత 11 సంవత్సరాలుగా దేశ భద్రత విషయంలో బిజెపి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదుగుతూ రక్షణ విభాగాన్ని పటిష్ఠంగా చేస్తున్నమన్నారు. పాకిస్తాన్ చేపడుతున్న టెర్రిజాన్ని వ్యతిరేకిస్తూ ఇతర దేశాలకు అఖిలపక్ష ఎంపీలను పంపించడం జరిగిందన్నారు. టెర్రరిజని వదలకపోతే ప్రపంచంలోనే పాకిస్తాన్ ఒంటరి అవుతుందన్నారు.



## భూభారతి అమలుతో భూ సమస్యల పరిష్కారం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడుతాం
- పేద ప్రజలకు పంపిణీ చేస్తాం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భూ భారతి చట్టం అమలుతో భూ సమస్యలు పరిష్కారామవుతాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే తెలంగాణ మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రెవిన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయంలో ధరణి పేరుతో ఎన్నో అక్రమాలు చేసి రెవిన్యూ రికార్డులను తారు మారు చేసి ప్రభుత్వ, అసైన్మెంట్, సీలింగ్, లావణీ పట్టా భూములన్ని భూ భకానూరులందరు కబ్జా చేశారని విమర్శించారు. భూ కబ్జాదరాలు, రియల్ ఎస్టేట్ దారులందరు పరారు కావటం ఖాయమని ధీమా వ్యక్తం చేవారు. ఖానాపూర్ గ్రామంలో 79,43 సర్వే నెంబర్లలో ఎన్నో యేండ్ల నుండి ధర్నా, ఉద్యమాలు చేస్తున్నా నిరుపేద ప్రజలకు త్వరలో కొత్త పాసుబుక్కులు అందజేస్తాని సూచించారు. నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన అన్ని రకాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకోని పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోని భూ సమస్యలు పరిష్కారియుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, తహసీల్దార్ సునిత రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రాజు, ముత్యాల రాజశేఖర్ రావు, బిలకంటి శేఖర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

# నిరుపేదలకు భూమిని పంపిణీ చేసిన మహనీయుడు నారాయణ రెడ్డి

## సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**ఆదిలాబాద్, మహా:** నిరుపేదలకు అండగా తనకు ఉన్న 500 ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడు రావి నారాయణ రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నల్గొండ మాజీ ఎంపీ, పద్మవిభూషన్ రావి నారాయణ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... 1952లో ఎంపీగా పోటీ చేసిన నారాయణ రెడ్డి అప్పటి ప్రధాన మంత్రి నేహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారన్నారు. భూస్వాములు, పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారన్నారు. తనకున్న ఐదు వందలఎకరాలను పేదలకు పంపిణీ చేశారని, అటువంటి మహనీయుడి స్ఫూర్తితోనే సీపీఐ పార్టీ పేదలకు అండగా ఉంటూ హక్కుల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములు, అరుణ్ కుమార్, నళిని రెడ్డి, అమీనా, షాహిన్, వెంకటమ్మ పాల్గొన్నారు.



# షాద్ నగర్ సివిల్స్ ర్యాంకర్ భరద్వాజను సన్మానించిన తెలంగాణ గవర్నర్

## షాద్ నగర్ మాజీ సిడిపిఓ నాగమణి కుమారుడు భరద్వాజ్

**షాద్ నగర్, మహా:** సివిల్స్ ర్యాంకర్లను గవర్నర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సన్మానించారు. బుధవారం రాజ్ భవన్ లో సివిల్స్ ర్యాంకర్లతో ఇన్స్పైర్ 2025 కార్యక్రమం జరిగింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన మాజీ సిడిపిఓ నాగమణి కుమారుడు భరద్వాజ్ సివిల్స్ లో 905 ర్యాంకు సాధించడం, ఐఏఎస్ గా గ్రూపు1 లో కూడా ఎంపిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భరద్వాజ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిఒక్కరి జీవితంలో గెలుపోటములు సాధారణమని, ఓటమి పాలయినప్పుడు నిరాశ చెందకుండా ముందుకెళ్లాలని సూచించారు. ఏటా తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ మందికి సివిల్స్ ర్యాంకులు వస్తున్నాయని, ఈ ఏడాది కూడా సెలక్ట్ అయ్యారని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



**సివిల్స్ ర్యాంకర్ భరద్వాజ్ ను ఘనంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్ పట్టణానికి చెందిన మాజీ సీడీపీఓ నాగమణి కుమారుడు భరద్వాజ్ సివిల్స్ ఫలితాలలో 905 ర్యాంక్ సాధించిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ,కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.



## ఒకటో అంతస్తు పై నుండి కింద పడి వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్ మహా ;** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాం పల్లి బస్తీలో నివాసముండే అమిత్ కుమార్ అనే వ్యక్తి మద్యం సేవించి ఇంటికి వచ్చి మద్యం మత్తులో ఒకటవంతస్తు పై నుండి కింద పడ్డాడు, ప్రమాదంలో అమిత్ కుమార్ తలకు తీవ్ర గాయం అయ్యింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రైతుల మేలు కోసమే భూ భారతి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**లేమామిడి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించిన ఎమ్మెల్యే**

**తుర్కలపల్లి, లేమామిడి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమిపూజ**

**షాద్ నగర్, మహా:** 'ప్రజల వద్దకే రెవెన్యూ' నినాదంతో రైతుల భూ సమస్యలను పరిష్కరించడం ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అదే విధంగా ఈ గ్రామంతో పాటు తురకలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సరిదిద్దడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలం లేమామిడి గ్రామపంచాయతీ తుర్కలపల్లి గ్రామంలో లేమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనంతరం లేమామిడి గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రైతులతో మాట్లాడారు. సదస్సుకు సంబంధించిన పలు విషయాలను వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్,తహశీల్దార్ అంజద్ అలీ, నేతలు కృష్ణ రెడ్డి,బాలరాజు గౌడ్,శ్రీధర్ రెడ్డి, శ్రీను నాయక్, రూప్ల నాయక్, భాస్కర్ గౌడ్, కరుణాకర్, పెంటయ్య, అఖిల్, అమీర్, రమేష్, సుదర్శన్, రాములు పర్వతాలు, అంజయ్య, గోపాల్, సరికొండ రమేష్ పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ మహా:** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలోని అత్యధికంగా 1140 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయి. శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను ఎంపీడీవో మున్ని వ్యవసాయ అధికారి శ్వేత ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 85మంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి సంబంధిత ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు. సంబంధిత అధికారి ఎంపీడీవో మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు అందిన నెల రోజుల లోపల నిర్మాణ పనులు మొదలు పెట్టాలన్నారు. శంషాబాద్ మండలానికి ఎమ్మెల్యే చొరవ చూపడంతో అత్యధికంగా 1140 ఇందిరమ్మ గృహాలు శాంక్షన్ అయ్యాయి. 400 స్క్వేర్ ఫీట్లు తప్పకుండా కిచెన్ బాత్రూం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం 400 స్క్వేర్ ఫీట్లతోపాటు 100 స్క్వేర్ ఫీట్లు అదనంగా పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని నిరుపేద ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. స్థలం ఉండి ఇల్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా భావించి సంక్షేమ పథకాలను ఒకటి ఒకటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను సమయ అనుకూలంగా ఒకటి తర్వాత ఒకటి నెరవేరుస్తూ ముంముందుకెళ్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 500000 లక్షల రూపాయల కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదకు ఇందిరమ్మ గృహాలు అందించేంత వరకు ప్రక్రియ నడుస్తుందన్నారు. ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే అధికారులు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరటి రాజు, సొసైటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, శేఖర్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్, అశోక్, విశ్వనాథం, అశోక్, శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

## పిఎంఎస్ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి... బలోపేతానికి కృషి.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** ప్రజలకు అత్యాధునిక వైద్యం రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు హాజరై ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ ల నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు. డాక్టర్లు, అధికారులతో ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హీటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం మరమ్మత్తుల తో పాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని, 5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి టీజీ ఈడబ్ల్యుఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్, రవీందర్, సునీత, సంబంధిత శాఖల అధికారులు, డాక్టర్లు, తదితరులు, పాల్గొన్నారు.



## పోలీసు సైరన్ ఏర్పాటు చేయడం నేరం

### డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, మహా:** ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ వినియోగించినట్లయితే వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా మోడిఫైడ్ హారన్ పోలీసు సైరన్లు ఉపయోగించరాదని నిబంధనలు అతిక్రమించిన వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు పట్టణంలో పాఠశాలల వద్ద ఆసుపత్రుల వద్ద వృద్ధులకు చిన్న పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారు అనారోగ్య బారిన పడకుండా ఇలాంటి చర్యలను చేపడుతున్నట్టు వివరించారు. ముఖ్యంగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## లెప్రసీని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలి

### డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

**ఆదిలాబాద్, మహా:** దేశంలో 2027 నాటికి లెప్రసీని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాయని, వైద్య సిబ్బంది సైతం క్షేత్రస్థాయిలో ఈ అంశాలపై అవగాహనా కల్పించాలని డీఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం లెప్రసీ కేసుల నమోదులో భాగంగా నిక్షిత్ 2 పాయింట్ జీరోపై డాటా ఎంట్రి అపరేటర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని డీఎంహెచ్వో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా డీఎంహెచ్ఓ హాజరై శిక్షణను ప్రారంభించారు. ముందుగా హైదరాబాద్ నుంచి వచ్చిన మాస్టార్ ట్రైనర్లు అపరేటర్లకు ఎలా ఎంట్రీ చేయాలో ప్రాజెక్టర్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ... లెప్రసిని పూర్తిగా అంతం చేసేల ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. వైద్య సిబ్బంది అందరి సహకారంతో జిల్లాను లెప్రసి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే ఎన్సిడీసి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అదే తరహాలో లెప్రసీ కేసులను గుర్తించి వాటిని నిక్షిత్ పోర్టల్ నమోదు చేయాలన్నారు. స్పర్శ లేని మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలకు దీనిపై అవగాహన లేనితనం, నిర్లక్ష్యం కారణగా లెప్రసీ పెరుగుతుందన్నారు. దీనికి చికిత్స లేదన్న విషయం వారికి తెలియజేస్తూ ముందస్తుగా గుర్తించేల అవగాహన కల్పించాలన్నారు.



# మొయినాబాదులో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన భీమ్ భరత్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మొయినాబాద్ మండలం, అజీజ్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు, చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు అందించి, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు, రూ 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను ప్రభుత్వం కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్న వారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి, ఇంటి స్థలం మంజూరు చేసి, ఐదు లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీల కు మాత్రం ఆరు లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, వీరభద్ర స్వామి, మాడి వెంకట్ రెడ్డి, కరణ్ కుమార్, ఎంపీటీసీలు కేబుల్ రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాణిక్ రెడ్డి, విజయేందర్, గణేష్, కెయాదయ్య సర్దార్ నగర్ మార్గం కమిటీ మెంబర్ బాలకృష్ణారెడ్డి జైపాల్ రెడ్డి విలేజ్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, నియోజిన్ ఈరన్నపేట్ నాగరాజు, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి అశోక్ నాగిరెడ్డిగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు విజయరాజ్. కనగల రాజుయూత్ కాంగ్రెస్ నరేందర్, గౌడ్మాడు జయపాల్ రెడ్డి, హరేందర్చందాన గర్, ఎంపీటీసీ గణేష్ గౌడ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పక్కాగా జరగాలి .. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్ మండలం ఎనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం... రేషన్ షాపును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్జి ల్లాలో రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం తో పాటు ఇతర వస్తువులను పంపిణీ చేయాలని ఎప్పటి కప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉన్నట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# స్వరాష్ట్రం సాధించిన కేసీఆర్‌కు నోటీసులా...?

## సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

### కుట్రపూరితంగా కాంగ్రెస్ సర్కార్ నోటీసులు
### వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత కేసిఆర్ దే
### కుట్రపూరితమైన రాజకీయాలు మానుకోవాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** తెలంగాణ అభివృద్ధి ప్రదాత, నిరంత శ్రామికుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కుట్రపూరితంగా కాంగ్రెస్ సర్కార్ నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికమని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అదినేత, నీళ్లిచ్చిన కెసిఆర్ కు కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు హాజరుకావాలని కాంగ్రెస్ కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, బుధవారం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరాపార్క్, ధర్నా చౌక్ దగ్గర చేపట్టిన ధర్నా కార్యక్రమానికి హాజరై సర్పంచుల సంఘం తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం విషపూరితమైన కుట్ర రాజకీయాలు మానుకోవాలని, వారు చేసే అసత్య ప్రచారాలు ప్రజలు ఎన్నటికీ నమ్మరని అన్నారు. ఎడారిలో ఉన్న తెలంగాణలో బీడు భూములకు నీళ్లు పారించి వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో మునుపెన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రం గణనీయంగా పురోగతిని సాధించి దేశంలోనే ధాన్యం దిగుబడిలో అగ్రగామిగా నిలవడంతో కేసీఆర్ పాత్ర కాంగ్రెస్ నాయకులకు కనిపించలేదా..?? అని ప్రశ్నించారు. రైతాంగం పై ఉన్న మక్కువతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు కెసిఆర్ నాంది పలికారని అన్నారు. కుట్రపూరితమైన రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి సారించాలని హితవు పలికారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**రంగారెడ్డి జిల్లా మహా:** ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పగడాల యాదయ్య సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కోరారు. ఆపరేషన్ కగార్ పేరుతో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం మావోయిస్టులు, ఆదివాసి గిరిజన ప్రజలపై సాగిస్తున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. బుధవారం రాగన్నగూడలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా, సమస్యలతో సతమతమయ్యే ప్రజలు అసంతృప్తితో చేసే ఉద్యమాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని, అందులో భాగంగానే ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హతమారుస్తుందని అన్నారు. వెంటనే ఈ దుష్ట చర్యలను ఆపి ప్రజాస్వామ్య పద్ధతుల్లో మావోయిస్టులు ఆదివాసి గిరిజన ప్రజలతో శాంతియుత చర్చలు జరిపి వారు లేవనెత్తిన అంశాలను పరిష్కరించాలని అన్నారు. సమస్యలు ఉన్నంతకాలం ప్రభుత్వాలకు ఉద్యమకారులు ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో భూభారతి పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని అన్నారు. అనేక మంది ప్రజల అసైన్డ్ ప్రభుత్వ భూములను ఇప్పటికీ ధరణిలో ఎక్కించక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి వెంటనే ఆన్లైన్లో ఎక్కించి వారికి పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో, భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, అలాంటి వాటిని గుర్తించి, ప్రభుత్వం ఆ భూములను కాపాడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ, ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్, కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, కే అరుణ్ కుమార్, కే శ్రీ రామ్ మూర్తి, కే శారద, బి శంకరయ్య, పి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం రైతులకు 38ఈ పట్టా అందించాలి

- గత ప్రభుత్వాలు విలువైన మోసం చేశారు
- తరతరాలుగా సాగు చేస్తున్న రక్షిత కౌలు రైతులు
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య

**రంగారెడ్డి జిల్లా మహా:** సింగారం రెవెన్యూ పరిధిలో నంది వనపర్తి కుర్మిద్ద తాటిపర్తి గ్రామాల రక్షిత కౌలు రైతులు తర తరాలుగా సాగుచేస్తున్న 1400 ఎకరాల భూములకు భూ భారాతిలో పట్టాలు ఇయ్యాలనీ భూభారతి అధికారి డిప్యూటీ తాసిల్దార్ మెమోరాండం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అందజేశారు. ఈ సందర్భంగా పి అంజయ్య మాట్లాడుతూ... యాచారం మండలం ఆచారం మండలం, సింగారం, నంది వనపర్తి, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 148,164, 219, 243లలో 1400 ఎకరాల భూమి నాలుగు గ్రామాల రైతులు తరతరాలుగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రక్షిత కౌలు దారు చట్ట ప్రకారంగా 37 ఏ సర్టిపికట్ ఇచ్చి, 38ఈ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారు. ఎండోమెంటు అధికారులు భూ యజమానులు, భూ చట్టం రాకముందే టేనేంటూ సర్టిపికట్ 37ఏ ఇచ్చినారు. 38ఈ టేనెంట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా రైతులను మోసం చేసి దేవాలయం పేరు రాసి రైతులను నిలువెల్లున మోసం చేశారు. రైతులు ఈ భూములు నమ్ముకొని అభివృద్ధి చేసి భావులు తవ్వి, మొటలు కొట్టి భూములు సాగుచేసినారు. తరువాత బోర్లు వేసి నారు విద్యుత్ మోటార్లు రైతుల పేర్లు ఉన్నాయి. అనేక హక్కులు కలిగి వున్నా రైతులకు పట్టాలు ఇవ్వకుండా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కాస్తూ కాలం తీసి వేసి పేద రైతులకు హక్కులు లేకుండా చేసింది. ప్రజా పాలనా ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను రైతులకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు.

# భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ మహా;** భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్



తహసిల్దార్, రంజిత్ కుమార్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం నిరుద్యోగుల ఉపాధికి ఊతం

## కప్పాటి పాండురంగా రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** నిరుద్యోగ యువతకు ఊతం కాంగ్రెస్ ప్రభుత్వం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులకు అందజేసిన ఒక ప్రకటనలో.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు అని ఏడాదికి ఒకటో.. రెండో ఇచ్చినా.. అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయి. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బీఆర్ఎస్ సర్కారు కార్పొరేషన్ రుణాలను కూడా ఇవ్వలేదు. అటు ఉద్యోగాలు లేక.. ఇటు ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే.. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చింది.ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. గతానికి భిన్నం రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి.. 70 శాతం ప్రభుత్వం, 30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నది. రాజీవ్ యువ వికాసం పథకం కింద 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 8,000 కోట్లు కేటాయించింది. నిరుద్యోగులనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే.. అర్హత ఉంటేనే సాయం అందించాలని గౌరవ సీఎం శ్రీ రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటంబానికి, ఇటు రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నది. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది నిరుద్యోగు యవకులు వ్యాపారస్తులుగా మారితే రాష్ట్ర జీడీపీ కూడా గణనీయంగా పెరుగనతుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పనులకు టీజీఎండిసి నుండి ఇసుక

## సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు.. జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుకను టీజీఎండిసి నుండి తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఎలక్ట్రిసిటీ, గ్రౌండ్ వాటర్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సి.నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన ఇంజనీరింగ్ పనులకు సంబంధించి అవసరమైన ఇసుకను టీజీఎండిసి నుండి తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వర్ష కాలంలో కావలసిన ఇసుక వివరాలు తయారు చేసి టీజీఎండిసి వారికి అందజేసినట్లయితే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. 2026 మార్చి 31 వరకు ఆయా శాఖలకు ఎంత మేర ఇసుక అవసరం ఉన్నది ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వాలని, అదేవిధంగా టీజీఎండిసి వద్ద అందుబాటులో ఉన్న ఇసుకను ఉపయోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. "హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పరిధిలో ఓఆర్ఆర్ ను బేస్ చేసుకుని మూడు సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అబ్దుల్లాపూర్మెట్, ఆదిభట్ల, వట్టినాగులపల్లిలో సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అబ్దుల్లాపూర్మెట్ సాండ్ బజారులో 40 మెట్రిక్ టన్నుల ఇసుక, ఆదిభట్ల సాండ్ బజారులో 90 వేల మెట్రిక్ టన్నుల ఇసుక, వట్టినాగులపల్లి సాండ్ బజారులో 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు మరియు సన్న రెండు రకాల ఇసుక అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈ సాండ్ బజార్లలో దొడ్డు మరియు సన్న రెండు రకాల ఇసుకను అందుబాటులో ఉంచి టీజీఎండిసి ద్వారా డిపార్ట్మెంట్ వాహనాల ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని మరియు కొనుగోలు చేసే వారి సొంత వాహనాల ద్వారా కూడా సరఫరా చేసేందుకు గాను అవకాశం ఉన్నదని తెలిపారు. దొడ్డు ఇసుక 1600/ సన్న ఇసుక 1800/ ధర నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. ఇసుక సరఫరాకు అదనంగా రవాణా చార్జీలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా అవసరం నిమిత్తం ఎస్ఎస్ఎంఎస్ పోర్టల్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎస్ఎస్ ఎంఎస్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో ఎరిచ్ నుండైన బుక్ చేసుకుని ఇసుకను పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇసుక సరఫరాను టీజీఎండిసి ద్వారా డిపార్ట్మెంట్ వాహనాల ద్వారా డోర్ డెలివరీ కూడా చేయడం జరుగుచున్నదని తెలిపారు.

**ఇంకా ఏమైనా వివరాల కోసం ....**

టోల్ ఫ్రీ నెంబర్ 125242 ను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని మూడు సాండ్ బజార్లకు సంబంధించి వివరాలు తెలుసుకునుటకు అబ్దుల్లాపూర్మెట్ సాండ్ బజార్ ఇన్చార్జి నెంబర్ 9154863039, వట్టినాగులపల్లి సాండ్ బజార్ ఇన్చార్జి నెంబర్ - 9154238603, ఆదిభట్ల సాండ్ బజార్ నెంబర్9154238600 లకు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ట్రాన్స్ పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ప్రజా భవన్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం, మంచాల మండలాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న కుటుంబాలు దుర్వినియోగం చేసుకోకుండా, సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గుండెమోని జయమ్మ, బైరిక రమాకాంత్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, మార సురేష్, కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్, పూజరి ప్రభాకర్, నవీన్, రమేష్ పాల్గొన్నారు



# గూడులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేయూత

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేయూతని అందిస్తుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. నవాబ్ పేట్ మండలం, ఎక్ మామిడి, మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ, మైతాబ్ ఖాన్ గూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు చేయూతను అందిస్తూ, గూడులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తూ, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రష్యా చమురు దిగుమతులు జూమ్



**న్యూఢిల్లీ:** దేశీయంగా రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు గత నెలలో భారీగా పెరిగాయి. వెరసి మే నెలలో రోజుకి 1.96 మిలియన్ బ్యారళ్ల (బీపీడీ)ను తాకాయి. ఇది 10 నెలల గరిష్టంకాగా.. ప్రపంచ ప్రామాణిక ధరలకంటే తక్కువలో చమురు లభించడం ఇందుకు సహకరించినట్లు గణాంకాల సంస్థ కెప్లర్ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా చమురు వినియోగం, దిగుమతులకు మూడో ర్యాంకులో నిలిచే భారత్ విదేశాల నుంచి 5.1 మిలియన్ బ్యారళ్ల చమురును కొనుగోలు చేసింది. ముడిచమురును శుద్ధి చేయడం ద్వారా రిఫైనరీలు పెట్రోల్, డీజిల్ తదితర ఇంధనాల తయారీని చేపట్టే సంగతి తెలిసిందే. భారత్ కొనుగోలు చేసిన చమురులో రష్యా 38 శాతం వాటా ఆక్రమిస్తోంది. రోజుకి 1.2 మిలియన్ బ్యారళ్ల సరఫరా ద్వారా ఇరాక్ రెండో పెద్ద సరఫరాదారుగా నిలిచింది. ఈ బాటలో భారత్‌కు 6,15,000 బీపీడీ చమురును సౌదీ అరేబియా ఎగుమతి చేయగా.. యూఏఈ 14,90,000 బీపీడీ అందించింది. యూఎస్ నుంచి 2,80,000 బీపీడీ చమురును అందుకుంది. గత నెలలో భారత్ చమురు దిగుమతుల ప్రొఫైల్ ధరల ఆధారంగా విభిన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన విషయాన్ని స్పష్టం చేస్తున్నట్లు కెప్లర్ వివరించింది. నిజానికి మధ్యప్రాచ్యం నుంచి భారత్ అత్యధికంగా చమురును కొనుగోలు చేస్తుంటుంది.

# విద్యా రుణాలపై వడ్డీ రేటు తగ్గింపు



విద్యాలక్ష్మి స్కీము కింద విద్యా రుణాలపై వడ్డీ రేటును 20 బేసిస్ పాయింట్లు (0.2%) తగ్గించినట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వెల్లడించింది. సంస్థను బట్టి విద్యా రుణాలపై వడ్డీ రేటు 7.5% నుంచి ప్రారంభం అవుతుందని వివరించింది. ఉన్నత విద్యను అభ్యసించడంలో విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునందించే లక్ష్యంతో ఈ స్కీమును రూపొందించారు. దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలుగా (క్యూహెచ్‌ఈఐ) గుర్తింపు పొందిన 860 సంస్థల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటోంది. విద్యాలక్ష్మి పథకం కింద ఎడ్యుకేషన్ లోన్ కోసం దరఖాస్తు చేయాలంటే కింది డాక్యుమెంట్లు అవసరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.

**కేవైసీ వివరాల కోసం:** ఆధార్, పాన్ ఐడీ, అడ్రస్ ప్రూఫ్.

**అకడమిక్ రికార్డులు:** మునుపటి అకడమిక్ ఏడాదిలోని మార్కు షీట్‌లను సెల్ఫ్ అటెస్టెడ్ చేయాలి.

**ప్రవేశ పరీక్ష ఫలితాలు:** ఇప్పటికే ఏదైనా యూనివర్సిటీలో ప్రవేశం కోసం చూస్తూ, దాని ప్రవేశ పరీక్ష రాసి ఉంటే అందుకు సంబంధించిన ర్యాంక్ కార్డును జోడించాలి.


**అడ్మిషన్ ప్రూఫ్:** ఇప్పటికే సంస్థ నుంచి అడ్మిషన్ వస్తే ఫీజు స్ట్రక్చర్‌తో పాటు సంస్థ నుంచి అడ్మిషన్ లెటర్.

**ఫొటోలు:** పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు.

**లోన్ హిస్టరీ:** ఇప్పటికే బ్యాంకులు/ రుణదాతల నుంచి గతంలో లేదా ప్రస్తుతం ఉన్న రుణాల వివరాలు.

**ఆదాయ ధ్రువీకరణ పత్రం:** రాష్ట్రంలోని నిర్దేశిత పబ్లిక్ అథారిటీ నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం.

# బంగారం కొనడం కష్టమే!



స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్ల పైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్న బంగారం ధరల్లో మార్పులొస్తున్నాయి. అయితే నిన్నటి మార్కెట్ ధరలతో పోలిస్తే ఈ రోజు రేట్లు స్వల్పంగా పెరిగాయి. వివిధ ప్రాంతాల్లో బుధవారం రోజున గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.90,900 (22 క్యారెట్స్), రూ.99,170 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా ఏకంగా రూ.100, రూ.110 పెరిగింది. చెన్నైలో బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.100, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.110 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.90,900 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.99,170 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.100 పెరిగి రూ.91,050కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.260 పెరిగి రూ.99,320 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరల మాదిరిగానే బుధవారం వెండి ధర (Silver Prices)ల్లో మార్పులు వచ్చాయి. కేజీ వెండిపై ఏకంగా రూ.1,900 పెరిగింది. దాంతో కేజీ వెండి ధర రూ.1,13,000 వద్దకు చేరింది.





# దేశంలోని తొలితరం సంపన్న మహిళలు

దేశంలో తొలితరం మహిళా పారిశ్రామికవేత్తల సంపద పెరుగుతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి '2025 కాండేర్ హురున్ ఇండియా ఉమెన్ లీడర్స్' లిస్ట్ ప్రకారం పది మంది తొలితరం మహిళా పారిశ్రామికవేత్తల సంపద దాదాపు రూ.2 లక్షల కోట్లకు చేరింది. ప్రధానంగా సాఫ్ట్‌వేర్, హెల్త్‌కేర్, రిటైల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో మొదటి నుంచి బిలియన్ డాలర్ల వ్యాపారాలను నిర్మించిన మహిళలు ఈ జాబితాలో చోటు సంపాదించారు. లిస్ట్‌లో జోహో కార్పొరేషన్ సహ వ్యవస్థాపకురాలు రాధా వెంబు రూ.55,300 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. తర్వాతి స్థానంలో అమెరికాకు చెందిన అరిస్టా నెట్‌వర్క్స్ సీఈఓ జయశ్రీ ఉల్లాల్ రూ.48,900 కోట్ల సంపదతో ఉన్నారు. టాప్ 10 మహిళల్లో ఏడుగురు భారత్‌లో ఉండగా, మిగిలిన ముగ్గురు అమెరికాలో నివసిస్తున్నారు. మొత్తం సంపదలో రూ.1.11 లక్షల కోట్లతో సాఫ్ట్‌వేర్, సేవల రంగం ఆధిపత్యం సాగిస్తోంది. హెల్త్ కేర్, రిటైల్, ఫైనాన్స్, టెక్స్ టైల్స్, మీడియా తదితర రంగాలకు చెందినవారున్నారు.

# భారత మార్కెట్లో భారీ అవకాశాలు





న్యూఢిల్లీ: భారత ఐటీ పరిశ్రమ, ఔట్‌సోర్సింగ్ మోడల్ నుంచి టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదిగిందని బ్రిటన్ విమానయాన సంస్థ వర్జిన్ అట్లాంటిక్ సీఈవో షాయ్ వైస్ తెలిపారు. ఇండియా మార్కెట్లో విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. తమకు అమెరికా తర్వాత రెండో అతి పెద్ద మార్కెట్‌గా భారత్ నిలుస్తోందని వైస్ వివరించారు. వర్జిన్ అట్లాంటిక్ గత పాతికేళ్లుగా భారత్‌కి విమానాలు నడుపుతోంది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై, బెంగళూరు నుంచి లండన్ హీత్రో ఎయిర్‌పోర్ట్‌కి రోజూ అయిదు ఫ్లయిట్స్‌ను నిర్వహిస్తోంది. ప్రయాణికులను నిరాటంకంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు భారతీయ విమానయాన సంస్థ ఇండిగోతో కంపెనీకి కోడ్ ర్ ఒప్పందం ఉంది. కొత్త రూట్లలో సర్వీసులు ప్రారంభించడమనేది డిమాండ్‌పై ఆధారపడి ఉంటుందని వైస్ చెప్పారు. భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఇరు దేశల మధ్య వ్యాపార కార్యకలాపాలు పుంజుకుంటాయని, తమ కార్గో వ్యాపారానికి కూడా ఇది ప్రయోజనకరమైన అంశమని తెలిపారు. భారత్ రూట్లో నడిపే ప్రతి విమానంలో స్థానికతకు పెద్ద పీట వేసేలా నలుగురు లోకల్ సిబ్బంది ఉంటారని, మెనూలో సమోసాలను కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. టారిఫ్‌లపరమైన ఆందోళనపై స్పందిస్తూ విమానయాన సంస్థలకు ఇలాంటి పరిస్థితులు అలవాటేనని వైస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం, బ్రెగ్జిట్, కోవిడ్ మహమ్మారిలాంటివెన్నో చూశాయని చెప్పారు. ఇక సరఫరావ్యవస్థపరంగా అంతరాయాల విషయానికొస్తే తమ దగ్గర తగినన్ని విమానాలు ఉన్నాయని, ఈ ఏడాది డెలివరీలేమీ లేవని వైస్ వివరించారు.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





# తునాతునకలైన పాక్ యుద్ధ విమానాలివే..

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన దరిమిలా, భారతదేశం ప్రతీకార సైనిక చర్యగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. దీనిలో పాకిస్తాన్ వైమానిక దళం (పీఏఎఫ్)నకు చెందిన ఆరు యుద్ధ విమానాలు, రెండు ఎంతో విలువైన నిఘా విమానాలు, పదికి పైగా సాయుధ డ్రోన్‌లు, ఒక సీ-130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమయ్యిదని భారత అధికార వర్గాలు తెలిపాయి. భారత వైమానిక రక్షణ విభాగాలు పాక్ విమానాలను గగనతల పోరాటంలో నాశనం చేశాయి. పాకిస్తాన్‌లోని పంజాబ్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈ యుద్ధాలు జరిగాయి. ఈ జెట్‌ల కూల్చివేతలను రాడార్ ట్రాకింగ్ ద్వారా నిర్ధారించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ధీకొన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత పాకిస్తానీ విమానం ట్రాకింగ్ గ్రిడ్‌ల నుండి అదృశ్యమైందని ఆ వర్గాలు వివరించాయి. పాకిస్తాన్ భోలారి వైమానిక స్థావరంలో ఉంచిన స్వీడిష్‌కు చెందిన మరో ఏఈడబ్ల్యూ అండ్ సీవిమానం ఎయిర్-టు-సర్ఫేస్ క్రూయిజ్ క్షిపణి దాడిలో ధ్వంసమైంది. ఐఏఎఫ్ మానవరహిత వ్యవస్థలపై కూడా దాడులు చేసింది. రాఫెల్, ఎస్‌యూ-30 జెట్‌లతో కూడిన ఆపరేషన్‌లో చైనాకు చెందిన ఎలిట్యూడ్, లాంగ్-ఎండ్యూరెన్స్ డ్రోన్‌లను కలిగిన హ్యాంగర్ ధ్వంసమయ్యింది. భారత వైమానిక రక్షణ విభాగాలు సంఘర్షణ సమయంలో జమ్ముకశ్మీర్, రాజస్థాన్‌లోని పలు పాకిస్తాన్ యూసీఏవీలను అడ్డగించి కూల్చివేశాయి.

మే ఆరు-ఏడు తేదీల మధ్యరాత్రి పాకిస్తాన్‌లోని పంజాబ్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంతో భారతదేశం తన సైనిక ప్రతిస్పందన ప్రారంభించింది. బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా శిబిరం, ముజఫరాబాద్, కోట్లి, రావలకోట్, భీంబర్, చక్వాల్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలను భారత సైన్యం గుర్తించింది. భారత్ తన తొలి దాడుల తర్వాత, పశ్చిమ సరిహద్దు వైపు డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. కాగా తీవ్రమైన దౌత్యపరమైన ఒత్తిడి అనంతరం పాకిస్తాన్ డిజిఎంఓ, మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా.. భారత లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌ను సంప్రదించి తక్షణ కాల్పుల విరమణకు అభ్యర్థించారు. తదనంతరం భారత్ సైనిక కార్యకలాపాలను నిలిపివేయడానికి అంగీకరించింది. అయితే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే తిరిగి భారత్ ప్రతీకార దాడులకు దిగుతుందని హెచ్చరించింది.

## క్రీడా వార్తలు SPORTS NEWS

# విక్టరీలో విషాదం

## తొక్కిసలాటలో పది మంది మృతి







(మొదటిపేజీ తరువాయి)

ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీ తర్వాత బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో గ్రాండ్ సన్మానం ఏర్పాటు చేసింది కర్నాటక ప్రభుత్వం. దీంతో ఆర్సీబీ జట్టును చూసేందుకు లక్షల మంది జనం.. ర్యాలీ వెంట పరుగులు తీస్తూ.. క్రికెట్ స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం సామర్థ్యానికి మించి ఫ్యాన్స్ రావటంతో.. స్టేడియం లోపలికి దూసుకెళ్లటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో పది మంది ఆర్సీబీ అభిమానులు చనిపోయారు. మరో 30 మంది వరకు గాయపడినట్లు సమాచారం.

**నియంత్రించలేక..**

పోలీస్ భద్రత ఉన్నా.. ముందస్తు ఏర్పాట్లు చేసినా.. ఊహించని విధంగా అభిమానులు రావటం.. స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు పోటీపడటం.. గోడలు ఎక్కి.. గేట్లు ఎక్కి స్టేడియంలోకి వెళ్లటానికి ప్రయత్నించటంతో గందరగోళం నెలకొంది. వచ్చినోళ్లు అందరూ యువత.. అందులోనూ క్రికెట్ మత్తులో ఉన్నారు.. పోలీసులు ఎంత చెప్పినా.. మైకుల్లో అనౌన్సులు చేస్తున్నా వినలేదు.. ఎక్కడికక్కడ తోసుకుంటూ ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే.. క్రికెట్ స్టేడియం గేట్ల దగ్గర తొక్కిసలాట జరిగింది. ఇందులో పది మంది చనిపోగా.. 30 మంది గాయపడ్డారు. ఈ తొక్కిసలాట ఘటన తర్వాత క్రికెట్ స్టేడియం గేట్లు మూసివేసి.. లాఠీఛార్జి చేసి అభిమానులను చెదరగొట్టారు. స్టేడియం వైపు ఎవరూ రావొద్దని.. ఇప్పటికే స్టేడియం ఫుల్ అయ్యిందని ప్రకటించారు పోలీసులు. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువగా వస్తారని ముందుగానే తెలిసినా.. సరైన ఏర్పాట్లు చేయలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఆర్సీబీ విజయోత్సవ సంబరాలు బెంగళూరులో పెను విషాదానికి దారి తీయడంతో స్టేడియం ముందు హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, గాయపడి కొందరు.. ఇలా చిన స్వామి స్టేడియం ముందు ఆర్తనాదాలు, హాహాకారాలు చేశారు.

**బాధితులకు సీఎం సిద్దరామయ్య పరామర్శ**

సంఘటన పట్ల సీఎం సిద్దరామయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను పరామర్శించారు. డిప్యూటీ సీఎం డికె శివకుమార్ బాధిత కుటుంబాలకు క్షమాపణలు చెప్పారు.

**బెంగళూరు తొక్కిసలాట అప్డేట్స్:**

* బెంగళూరులో పెను విషాదంగా ఆర్సీబీ విజయోత్సవం
* చిన స్వామి స్టేడియం దగ్గర తొక్కిసలాటలో 10 మంది మృతి
* చనిపోయిన 10 మందిలో ఆరుగురు యువకులు, ఒక చిన్నారి, ముగ్గురు యువతులు
* తొక్కిసలాట కారణంగా ఊపిరాడక 30 మంది ఆసుపత్రుల్లో చేరిక

గాయపడ్డ వారికి బౌరింగ్ హాస్పిటల్ లో చికిత్స

* చిన స్వామి స్టేడియానికి పోటెత్తిన ఆర్సీబీ అభిమానులు
* అభిమానులను కట్టడి చేయలేక చేతులెత్తేసిన పోలీసులు

స్టేడియం దగ్గర డ్యూటీలో 5 వేల మంది పోలీసులు.. వేలల్లో తరలివచ్చిన ఆర్సీబీ అభిమానులు విషాదం చోటుచేసుకున్నాక కూడా స్టేడియంలో హడావుడిగా సన్మాన కార్యక్రమం

### బెంగళూరు విమానాశ్రయంలో

# ఘనస్వాగతం

## ఎర్రసముద్రాన్ని తలపించిన రహదారులు



**మహా:** ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవేరడంతో దేశవ్యాప్తంగా కోహ్లీ, బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# 44 ఏళ్ల వయసులోనూ తగ్గని అందం

బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు అందం, అభినయంతో వెండితెరపై మాయ చేసింది. కపూర్ ఫ్యామిలీ నుంచి నటిగా అరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆనతి కాలంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అగ్ర హీరోల జోడిగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం కరీనా వయసు 44 సంవత్సరాలు. అయినప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కుర్ర హీరోయిన్లకు సైతం గుబులు పుట్టిస్తోంది. బీటౌన్ హీరో సైఫ్ అలీ ఖాన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న కరీనా.. కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉండిపోయింది. ఇప్పుడిప్పుడే సినీరంగంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తుంది. తాజాగా కరీనా అందం, డైట్ సీక్రెట్ రివీల్ చేసింది. ఇంతకీ ఈ అమ్మడు ఫిట్నెస్ రహస్యం ఏంటో తెలుసా.. ? నోడ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, కరీనా తన కెరీర్, వ్యక్తిగత జీవితం, ఫిట్‌నెస్ గురించి వెల్లడించింది. కరీనా వ్యాయామానికి చాలా ప్రాధాన్యత ఇస్తుందని చెప్పింది. ముఖ్యంగా ఇద్దరు పిల్లల తల్లి అయిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో తన దినచర్యలో చేసిన మార్పులు చేసినట్లు తెలిపింది. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ చేస్తానని, అలాగే రాత్రి 9.30 గంటలకు నిద్రపోతానని తెలిపింది. ఉదయం త్వరగా వ్యాయామం చేస్తానని, పార్టీలకు దూరంగా ఉంటానని చెప్పుకొచ్చింది. వ్యాయామం విషయంలో తాను రాజీ పడనని.. వ్యాయామం మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా.. ఫిట్నెస్ కాపాడుకోవడానికి సహాయపడుతుందని తెలిపింది. కోవిడ్ తర్వాత ఫిట్నెస్ పై మరింత దృష్టి పెట్టినట్లు చెప్పుకొచ్చింది. కరీనా మాత్రమే కాదు.. సాయంత్రం త్వరగా భోజనం చేసే అలవాటు ఉన్న సెలబ్రెటీస్ చాలా మంది ఉన్నారు. విరాట్ కోహ్లీ సతీమణి హీరోయిన్ అనుష్క శర్మ సైతం సాయంత్రం 6 గంటలకే డిన్నర్ చేస్తానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. అలాగే జెనీలియా సైతం ఇటీవల తన డైట్ సీక్రెట్ రివీల్ చేసిన సంగతి తెలిసిందే.





# అప్పుడు నాతో అసభ్యంగా.. ఇప్పుడు స్టార్ డైరెక్టర్‌గా చెలామణీ

తెలుగు సినిమా ఇండస్ట్రీ.. పైకి కనిపించేంత అందంగా అయితే ఉండదు. ఎప్పటికప్పుడు పలువురు యంగ్ హీరోయిన్లు, యువతులు.. తమకు ఎదురైన చేదు అనుభవాల్ని బయటపెడుతుంటారు. శారీరకంగా ఎంతలా ఇబ్బంది పడ్డామనే విషయాన్ని చెబుతుంటారు. ఇప్పుడు కూడా మోడల్ కమ్ నటి అయిన మౌనీషా చౌదరి.. ఓ తెలుగు దర్శకుడి వల్ల తాను ఇబ్బంది పడిన విషయాన్ని బయటపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీని గురించి పంచుకుంది. 'టాలీవుడ్‌కి చెందిన ఓ దర్శకుడు.. నాకు ఫోన్ చేసి ఆయన తీస్తున్న సినిమాలో నటించమని కోరాడు. అవకాశం ఇస్తానని కూడా చెప్పాడు. నాకు ఆ మూవీలో నటించడం ఇష్టం లేదు. ఇదే ఆయనకు చెప్పినా సరే వినకుండా నా తొడల సైజ్ (కొలతల) గురించి అడిగి ఇబ్బంది పెట్టాడు. అసలు సినిమా అవకాశానికి, దానికి సంబంధం ఏంటి? ప్రస్తుతం ఆ దర్శకుడు స్టార్ అయిపోయాడు. పెద్ద పెద్ద యాక్టర్స్‌తో మూవీస్ చేస్తున్నాడు' అని మౌనీషా చౌదరి చెప్పుకొచ్చింది. మోడల్‌గా గుర్తింపు తెచ్చుకున్న మౌనీషా చౌదరి.. ప్రస్తుతం అమెరికాలోని ఉతాలో ఉంటుంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఈమెకు ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్‌గానే అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' టూర్‌లో పాల్గొంది. సినిమాను ప్రమోట్ కూడా చేసింది. అలాంటి ఈమె.. తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. కానీ సదరు దర్శకుడు పేరేంటి అనేది మాత్రం చెప్పలేదు.

# చిరంజీవి, నాగార్జున తర్వాత ఇప్పుడు మరో సీనియర్ హీరోకు జోడీగా యంగ్ బ్యూటీ

కుర్ర హీరోలతో పోటీపడుతూ సీనియర్ హీరోలు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఏడాదికి ఒకటి, రెండు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను విశేషంగా మెప్పిస్తున్నారు సీనియర్ హీరోలు.. చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణలాంటి సీనియర్స్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీ బిజీగా మారిపోయారు. అయితే సీనియర్ హీరోల సరసన నటించడానికి హీరోయిన్స్ దొరకడం ఒకింత కష్టమే.. యంగ్ బ్యూటీ సీనియర్ హీరోల పక్కన నటించడానికి ఆలోచిస్తారు.. కానీ ఈ ముద్దుగుమ్మ మాత్రం వరుసగా సీనియర్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే మెగాస్టార్, నాగార్జునలాంటి హీరోలతో చేసింది ఇప్పుడు మరో సీనియర్ హీరో సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ యంగ్ బ్యూటీ ఎవరో తెలుసా.? కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ముద్దుగుమ్మ ఆషిక రంగనాథ్. మంచి అంచనాల నడుమ విడుదలైన అమిగోస్ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత కింగ్ నాగార్జున హీరోగా నటించిన నా సామిరంగా సినిమాలో నటించింది. ఈ సినిమా కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆతర్వాత ఇప్పుడు ఈ ముద్దగుమ్మ ఏకంగా మెగాస్టార్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. విశ్వంభర షూటింగ్ జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఈ సినిమా షూటింగ్ లో ఉండగానే ఇప్పుడు మరో బంపర్ ఆఫర్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. మాస్ మహారాజ రవితేజ నటిస్తున్న సినిమాలో ఆషిక రంగనాథ్ ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. రవితేజ ప్రస్తుతం మాస్ జాతర సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత తిరుమల కిషోర్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా ఆషిక రంగనాథ్ ను ఎంపిక చేశారని తెలుస్తుంది. అంతే కాదు ఈ సినిమాకు అనార్కలి అనే టైటిల్ ను కూడా పరిశీలిస్తున్నారు.






# ప్రియమణి ప్రధాన పాత్రలో థ్రిల్లర్ సిరీస్

కొన్నాళ్ల ముందు వరకు ప్రియమణి.. దక్షిణాది భాషల్లో హీరోయిన్ మాత్రమే. ఎప్పుడైతే 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ చేసిందో ఈమె దశ తిరిగిపోయింది. అటు ఓటీటీల్లో సినిమాలు,సిరీస్‌లు చేస్తూ మరోవైపు రెగ్యులర్ మూవీస్‌లోనూ ప్రధాన పాత్రలు చేస్తూ అలరిస్తోంది. ఇప్పుడు ఈమె కీ రోల్ చేస్తున్న కోర్ట్ థ్రిల్లర్ సిరీస్‌ని ప్రకటించారు. ఇంతకీ ఈ సిరీస్ సంగతేంటి? ఎందులో రాబోతుంది? ప్రియమణి, సంపత్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సిరీస్ 'గుడ్ వైఫ్'. అమెరికన్ సిరీస్ 'గుడ్ వైఫ్' అదే పేరుతో ఇక్కడ రీమేక్ చేస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, మరాఠీ భాషల్లో ఇది స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతానికి డేట్ ప్రకటించలేదు గానీ త్వరలో హాట్ స్టార్‌లోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా పోస్టర్ రిలీజ్ చేశారు. 'గుడ్ వైఫ్' సిరీస్ విషయానికొస్తే.. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న భర్తని రక్షించుకునేందుకు ఓ మాజీ మహిళ లాయర్ ఏం చేసింది? అనేదే స్టోరీ పాయింట్. ఇందులో ప్రియమణి లాయర్‌గా కనిపించనుండగా.. ఆమె భర్త పాత్రలో సంపత్ రాజ్ నటించారు. వీళ్లకు ఓ కొడుకు, కూతురు కూడా ఉన్నట్లు పోస్టర్‌లో చూపించారు. త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నారు.



# ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది

సినీప్రియులు అత్యధికంగా ఇష్టపడే సౌత్ హీరోలలో దుల్కర్ సల్మాన్ ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ స్టార్ హీరో.. ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూల్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుల్కర్ సల్మాన్ తన కెరీర్ గురించి కాకుండానే పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తనకు ఓ హీరోయిన్ తో నటించాలని ఉందని వెల్లడించారు. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ అందాల తార కాజోల్. ఎన్నో హిట్ చిత్రాల్లో కాజోల్ తన పాత్రలకు ప్రాణం పోసిన తీరు ఎంతో అందంగా ఉంటుందని తెలిపాడు దుల్కర్. కాజోల్ పోషించే పాత్రలకు అన్ని భావోద్వేగాలను ప్రేక్షకులు నిజంగా అర్థం చేసుకోగలరని అన్నారు. 'నాకు కాజోల్‌తో నటించాలని ఉంది. ప్రతి సినిమాలో ఆమె పాత్రలను చూపించిన తీరు అద్భుతం. తన పాత్రలకు ఎంత అందంగా జీవం పోస్తుంది. ప్రేక్షకులు తమ ప్రతి కథలోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు. ఆమె నవ్వితే గుండెల్లో నుంచి నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఇక ఆమె ఏడ్చే పాత్రలు అదే ఎమోషనల్ రోల్స్ చేస్తే నిజంగానే జరిగిందా అన్నట్లుగా కనిపిస్తుంది. ఆమె పాత్రలను అంత చిత్తశుద్ధితో పోషిస్తుంది ' అన్నారు దుల్కర్ సల్మాన్. దుల్కర్ సల్మాన్ చివరిగా నటించిన చిత్రం లక్కీ భాస్కర్. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ నాగ వంశీ, సాయి గ్రియ నిర్మించారు. ఇప్పుడు మరోసారి తెలుగు దర్శకుడితో సినిమా చేస్తున్నాడు దుల్కర్ సల్మాన్. తెలుగులో డెబ్యూ డైరెక్టర్ రవి దర్శకత్వంలో ఓ సినిమాలో నటించబోతున్నాడని, ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ నిర్మించబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ సినిమాలో పూజా హెగ్డే నటించే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com